A-300-133

.. III
. 1

9th March, 1964
(Monday)
19th Phalgun, 1885 S. E

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## Official Report

CONTENTS

PAGES

Oral Answers to Questions [ 1--42

Announcement

re : Report of the Regional Committee on appointment of teachers of Zilla Parishad Schools in the Zilla Parishads [ 43

Business of the House

Calling attention to matters of urgent public importance [ 44--46

re : Police firing on 27th January, 1964 at Maddipalli village, Tadpatri taluq, Anantapur district

re : Failure of crops due to drought conditions in 1963 and hardships on account of intensive drive for land revenue collection. [ 47--49

Business of the House [ 50

Papers laid on the Table

Annual Financial Statement for 1964-65 and Supplementary Financial Statement for 1963-64 of the Andhra Pradesh State Electricity Board. [ 51

Notifications issued in the G. Os under Sub-section (1) of Section 9 of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963. [ 52

Government Resolutions :

re : Elections to the Zonal Railway Users' Consultative Committees. —Adopted [ 5

Government Bills.

The Andhra Pradesh State Legislature (Continuance of the English Language) Bill, 1964. [ 5
—Leave to introduce granted

The Andhra Pradesh (Telangana Area) Absorbed Enclaves (Amendment) Bill, 1964. [ 58
—Leave to introduce granted

The Andhra Pradesh (Andhra Area) Tenancy (Amendment) Bill, 1964. [ 58
—Leave to introduce granted

THE

# Andhra Pradesh Legislative Assembly Debates

OFFICIAL REPORT

---

*Thirty-ninth day of the Third Session of the Andhra Pradesh Legislative Assembly*

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Monday, the 9th March, 1964*

The House met at Half Past Eight of the Clock.

*(Mr. Speaker in the Chair)*

## ORAL ANSWERS TO QUESTIONS

### REDUCTION OF ASSESSMENT IN PEDDAPURAM AND PRATHIPADU TALUKS

993—

*923-A (1736) Q.— Sri M. Veeraraghava Rao [Put by Sri T. K. R. Sarma Kurnool)]*—Will the hon. Minister for Revenue be pleased to state:

whether the Government propose to take action regarding the demand for enquiry into the unjust action of the Settlement Officers in the fixation of assessment in Peddapuram and Prathipadu taluks in East Godavari District?

*The Minister for Revenue (Sri N. Ramachandra Reddy)*: There is no such general demand from the ryots of Peddapuram and Prathipadu taluks of East Godavari District for enquiry into the so-called unjust action of the Settlement Officers in fixation of assessment. However, representations from some ryots of Siripuram, Veldurthi and Rayavarem villages were received for reduc-

tion of assessments and the question of bringing down the assessments by reclassification of irrigation source viz., Thimmaraju tank at Siripuram village from class II to class III is under consideration of Government.

శ్రీ యం. పిచ్చయ్య (పాయకరావుపేట): సర్వేచేసిన అధికారి మీద పిటిషన్‌లో ఎటువంటి ఆరోపణలు చేయబడ్డాయి?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి: ఆవశ్యకతలున్నట్లు తేలలేదు తేలనప్పుడు వేరే యాక్షన్ అనేది ఉద్భవించదు.

శ్రీ యం. పిచ్చయ్య: పిటిషన్‌లో వీరిమీద ఎటువంటి చార్జెస్ మోపడం పరుపబడ్డాయి?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి: క్లాస్ రెండునుండి క్లాసు మూడుకు చేర్చమని ఇచ్చారు.

శ్రీ జి. సి వెంకన్న: ఇటువంటి తగువులు అన్ని జిల్లాలలో ఉన్నాయి కనుక ప్రత్యేకంగా ఒక కమిటీవేసి వారికి న్యాయం కలుగచేస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:— అన్ని జిల్లాలనుండి వచ్చాయి. యాక్టు పాస్ అయిన తరువాత అక్కడక్కడి చిన్న చిన్న ఎనామలీస్ వుంటే బోర్డ్ మెంబర్, తదితరులు కూర్చుని సెటిల్ చేయటం జరిగింది. అటువంటివి ప్రభుత్వ దృష్టికి వస్తే ఆలోచిస్తాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (పత్తెనపల్లి): ఎడిషనల్ ఎసెస్‌మెంట్ యాక్టు వచ్చిన తరువాత పట్టాదార్లకు వున్న పొలంపైన దాని ప్రపోర్షన్‌నుబట్టి వసూలు చేస్తామన్నారు. అలా వసూలుచేసిన తరువాత ఆది తప్పు ప్రతి రూపాయికి నాలుగు నయాపైసలు చొప్పున చేయాలని పాత రసీదులు రద్దుచేసి ఈ ప్రకారం వసూలు చేస్తున్నారు. కలెక్టరు ఒక ఉత్తరువు ఇస్తే రెవెన్యూబోర్డు ఇంకో ఉత్తరువు ఇస్తుంది. ఈ విధంగా మూడుసార్లు మార్చటం జరిగింది. దానిగురించి మంత్రిగారు ఏమి చెబుతారు?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి: అన్నిచోట్లా అలా జరగలేదు. ఒక్కచోటనే అలా జరిగింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: రాష్ట్రం మొత్తంమీద జరిగింది. పట్టా భూమి మీద అని కలెక్టరునుండి ఉత్తరువు వచ్చే అధికారం, రూపాయిప్రకారం వేయా

ని రెవెన్యూబోర్డునుండి మరో ఉత్తరువు వచ్చింది. దానిప్రకారం ఒక్కొక్కరికి 800 తేడా కూడా వచ్చింది. కనుక దాని విషయం ఆలోచిస్తారా ?

• శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : అలా వున్నట్లు ప్రభుత్వదృష్టికి రాలేదు.

*Mr. Speaker :* Mr. Gopalakrishnayya, do one thing. When the Revenue demands come up for consideration, you can speak about this then, because it is of a general nature, and it cannot be answered.

*Sri Vavilala Gopalakrishnayya :* I entirely agree with you, Sir. We will have an opportunity to discuss. But my request is when a specific question about an irregularity in the Revenue Department has been brought to his notice, he has to give a reply.

*Mr. Speaker :* What the hon. Minister is saying is that no instances have come to his notice.

## Assignment of Land to Displaced Persons in Keelapudi Village

*994—*

* *1290 Q Sri T. Balakrishnaiah (Satyavedu)* : Will the hon. Minister for Revenue be pleased to state :

(*a*) whether any land has been assigned to the displaced persons of Keelapudi village; and

(*b*) if so, what is the survey number and the extent of the land assigned to them on patta ?

*Sri N. Ramachandra Reddy :*

(a) Yes, sir.

(b) An extent of Ac. 445-13 cents in S.Nos. 138, 143 144 etc. of Keelapudi village, has been assigned to the displaced persons so far.

*Sri T. Balakrishnayya :* Is it a fact that these lands were already in the occupation of the Harijans of Nindra village ? If so, why were those Harijans driven out and the lands given to Keelapudi Harijans ?

*Sri N.Ramachandra Reddy:* I have no information to the effect that any one has been evicted. A portion of the land was assigned only to the displaced persons.

(శ్రీ జి. బాపనయ్య (నిడుమోలు) : ఈ displaced persons ఎవరెవరు ? అక్కడి హరిజనులకు సివాయిజమా హక్కు వున్నదా ?

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : అరిణియార్ ప్రాజెక్టు కట్టినప్పుడు వారి భూములు మునిగిపోయాయి. వారికి ఇక్కడ కాంపెన్సేషన్ ఇచ్చారు.

(శ్రీ టి. బాలకృష్ణయ్య : 450 ఎకరాలను షుమారు 50, 60 సంవత్సరాల నుండి హరిజనులు సాగుచేసుకొంటున్నారు. ఆ భూమి వారి స్వాధీనంలో వుంది, వారు టు (బి) క్రింద పెనాల్టి కట్టివున్నారు. ప్రభుత్వం వారు వారి పెంపొరరి పట్టాలను రివైజ్ చేయటానికి ప్రయత్నిస్తారా ?

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : 445 ఎకరాలను displaced persons కు ఇవ్వటం జరిగింది. 306 ఎకరాలలో హరిజనులు వున్నారా, 445 ఎకరాలలో హరిజనులు వున్నారా అన్న విషయం స్పష్టంగా లేదు. Anyway, the matter will be looked into.

(శ్రీ టి. బాలకృష్ణయ్య : వున్న భూమినే వారికి ఇస్తే బాగుంటుందేమో ఆలోచిస్తారా ?

*Sri N. Ramachandra Reddy:* That is what I said. The matter will be looked into.

## FIRE ACCIDENTS IN NELLORE DISTRICT

*995—*

**2070 Q. Sri K. Guruswamy Reddy (Kanigiri):* Will the hon. Minister for Revenue be pleased to state :

*(a)* the number of villages which were affected on account of fire accidents in Kanigiri, Kandukur, Podili and Darsi taluks of Nellore District from January 1962 to the end of August, 1963;

*(b)* the number of deaths of human beings and cattle on account of the said fire accidents;

*(c)* the toal amount of loss that resulted thereby ; and

*(d)* the aid rendered by the Government to the victims ?

*Sri N. Ramachandra Reddy :*

(a) 114.

(b) Human beings ... 9
Cattle ... 20

(c) Rs. 8,65,367/-

(d) Rs. 55,895/-

(శ్రీ కె గురుస్వామిరెడ్డి : మెట్ట ప్రాంతాలలో ఇండ్లు ఎక్కువగా కాలుతున్నాయి. 2,3 సంవత్సరాలనుండి ఆందోళన చేయటం జరుగుతున్నది కనుక అక్కడ వెంటనే ఫయిర్ స్టేషన్ పెట్టటానికి ఆలోచిస్తారా ?

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : ఆ ప్రపోజల్స్ వున్నాయి. ఎక్కడెక్కడ పెడతారో

I will pass this on to the concerned Department to look into the matter.

*Mr. Speaker :* There is another question regarding the same matter. ...That question is coming up shortly. The Home Minister will reply. That is, with regard to the opening of fire stations in villages.

(శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ) : బీదవారి ఇండ్లు, తిండి, గుడ్డ లేనివారి ఇండ్లు కాలిపోతున్నాయి. ప్రభుత్వ జి, ఓ లో. ప్రభుత్వ విధినుండి అవి ఏర్పాటు చేయాలని వుంది. కాని ఉద్యోగులు అవి సప్లయి చేయటంలేదు. పబ్లిక్ నుండి వసూలు చేసి ఇస్తున్నారు కాని ప్రభుత్వ డబ్బు ఇవ్వటానికి వీలులేదని అంటున్నారు ప్రభుత్వ డబ్బు ఇవ్వటానికి ఆలోచిస్తారా ?

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : కలెక్టర్లు తాత్కాలికంగా రెండు మూడు రోజులు ఫీడింగ్ ఏర్పాటు చేస్తున్నారు అదిగాక కాంపెన్సేషన్ వేరే ఇస్తారు.

(శ్రీ పి. రాజగోపాలనాయుడు (తవనంపల్లె) : అగ్ని బాధితులకు ఎంత ఇస్తారు ? ఇప్పుడు ఇచ్చేదానిని పెంచించటానికి ఆలోచిస్తారా ?

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : ఈమధ్య పెంచటం జరిగింది. 50 రూపాయలవరకు ఇస్తున్నారు.

(శ్రీ కె గురుస్వామిరెడ్డి : 50 రూపాయలు ఏ గ్రామంలోనూ ఇవ్వటం లేదు. పూరంతా కాలిన గ్రామాలలో ఇస్తున్నారు. నాలుగైదు ఇండ్లు కాలితే 30 రూపాయలు ఇస్తున్నారు. దానిని సవరించటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : 50 రూపాయలవరకూ ఇవ్వాలని వుంది కాని 50 రూపాయలు ఇవ్వాలనిలేదు. పూరి గుడిసెలో చిన్న పోర్షన్ పోయినప్పుడు 50 రూపాయలు ఇవ్వటం న్యాయంకాదు. మెజారిటి లాస్ అయినప్పుడే మాగ్జిమమ్ 50 రూపాయలు ఇస్తారు. లాస్ ఎక్కువగా కన్పించనప్పుడు 30 రూపాయలవరకు ఇస్తున్నారు

(శ్రీ కె. నాగయ్య (గుంటూరు-1) : 50 రూపాయలు ఆదాయం వుండే వారికి 100 రూపాయలు ఇవ్వటానికి ఆలోచిస్తున్నారా ?

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : 30 రూపాయలు ఇచ్చేది 50 వరకూ ఇస్తున్నారు.

(శ్రీ ఎ. సర్వేశ్వరరావు (ఏలూరు) : పూర్తిగా దగ్ధమైపోతే 50 ఇస్తున్నారు. ఒక ప్రక్క కాలితే 30 రూపాయలు ఇస్తున్నారని మంత్రిగారు చెప్పారు. కాని ఆచరణలో అలా జరగటం లేదు, పూర్తిగా కాలితే 30 రూపాయలే ఇస్తున్నారు. 50 రూపాయల ప్రశ్న అసలులేదు. ఆదీగాక దానికి చాలా కండిషన్స్ వున్నాయి. అవన్నీ వ్రాయాలి. చాలా డిలే అవుతుంది. అందువల్ల ఎక్కడా ఇవ్వటంలేదు. It is only an exception. Will the hon. Minister kindly go into it and see that necessary things are done ?

*Sri N. Ramachandra Reddy :* I have no objection to go into the matter again if specific instances are brought to my notice. The discretion lies with the Collector, and the Collector uses his discretion after making spot-inspection.

(శ్రీ పి. కోదేశ్వరరావు (పెదకాకాని) : అధ్యక్ష, ఇండ్లు తగులబడిన తరువాత తహశీల్దారుగారికి పెటిషన్ పెట్టుకున్న 6 నెలలు గడచినప్పటికి ఆఫీసరు వెళ్ళడం గాని enquiry చేయించడం కాని అక్కడనుండి వచ్చిన అనుభవంతో వాళ్ళకు డబ్బు కేటాయించడం గాని జరగడంలేదు. అసలు పెటిషన్ ఎవరికి పెట్టాలి, ఎవరు వచ్చి enquiry చేస్తారు. తహశీల్దారు వస్తాడా, లేకపోతే రెవెన్యూ ఇన్

ప్పెక్టర్ వస్తాడా లేకపోతే గ్రామంలో ఉన్నటువంటి మునసబు కరణాలు రిపోర్టు పంపించాలనా, దానికి పద్ధతి ఏమిటి? చేమళ్ళబాడి గ్రామంలో ఇళ్లు తగలబడి పోయి 6 నెలలు జరిగినప్పటికి కూడ వాళ్ళ కేమీ మంజూరు చేయలేదు దానికి విధానం ఏమిటి?

*Sri N. Ramachandra Reddy:* If the hon Member writes to me where this incident has taken place, certainly I will take necessary action to see where the delay is.

(శ్రీ జి. బాపనయ్య: ఈ ఇచ్చే డబ్బేకాక తాడిచెట్లు, గడలు, తాటాకు మొదలైనవి కొన్నిచోట్ల ఇస్తున్నారు. ఈ landless poor కు ఈ రు 50 లతో బాటు ఈ రు 30 లతోబాటు తాడిచెట్లు, గడలు, తాటాకు ఇప్పించే దానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందా?

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి: ఆ విధంగానే G.O. ఉన్నది. 30 రూపాయలు ఇవ్వవలసినది. మిగతాది material చుట్టుపట్ల లభ్యం అయితే material ఇవ్వవలసినదని G.O. ఉన్నది. ఎక్కడైతే చుట్టుపట్ల material లభ్యం కావడానికి అవకాశం లేదో అక్కడ cash compensation ఇవ్వడం జరుగుతుంది.

(శ్రీ పి. వి. కృష్ణారెడ్డి (నందికొట్కూర్): అధ్యక్ష, ఈ కాలిపోయినటువంటి పశువుల కొట్టాలకు మాత్రం పరిహారముగా ఏమీ ఇవ్వడంలేదు, దానిని ఇచ్చే దానికి ఆలోచిస్తారా? మరి ఈ material ఇచ్చే విషయంలో ఫారెస్టు డిపార్టుమెంటు చాల అభ్యంతరాలు పెడుతూ వాళ్ళకు సకాలంలో అందజేయడంలేదు. దానికి తగిన చర్య తీసుకుంటారా?

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి: పశువుల కొట్టాలు ఇప్పుడు ఒక ఇల్లు ఒక పశువుల కొట్టము ఒకే వ్యక్తికి ఉన్నపుడు ఆ విధంగా రెండు కాలిపోతే ఒక మనిషివే, ఒకే ఆస్తి కాలిపోయినట్లు లెక్కకు వస్తుంది. కాని ఒక మనిషివి 2 ఇండ్లు కాలిపోయినట్లు లేకుంటే ఇద్దరు వ్యక్తులవి కాలిపోయినట్లు ఆవిధముగా లెక్కకు రాదు. కనుక ఆ వ్యక్తికి రు 50 లు ఇవ్వాలని జి. ఓ. లో ఉన్నది. కనుక ఆ విధముగా అనులు జరుగుతున్నది.

(శ్రీ ఆర్. సత్యనారాయణ (పెక్కలి): ఈ రు. 30ల నుంచి రు. 50లకు G.O. లో పెంచారు. కాని ప్రతిఒక్కరికిని ఇండ్లు కాలిపోయినప్పుడు కనీసం రు 50 లు అని G.O. ప్రకారంగానే ఇచ్చేటట్లు ఏర్పాటు చేస్తారా?

*Sri N. Ramachandra Reddy:* I will collect the statistics of the various Districts. If it is found that Collectors

are paying only Rs. 30, I have no objection to look into the matter and review the position.

## Supply of Electricity to Gopepalli and Nallamada Villages

996—

*137 (2322) Q.—*Sri Y. Papi Reddi (Nallamada)*—Will the hon. Minister for Public Works be pleased to state :

(a) when the work of constructing the electricity lines (i) from Kadiri to Nallamada ; (ii) from Kadiri to charupalli in Anantapur District will be taken up ;

(b) the estimated amount of expenditure for each of them ; and

(c) the names of the villages included in each of the schemes ?

*The Minister for Public Works (Sri A. C. Subba Reddy) :*

a) The matter relates to the Andhra Pradesh State Electricity Board. The works have been sanctioned by the Board and will be taken up for execution when funds are available.

b) The works are estimated to cost as follows :

| | Rs. |
|---|---|
| i) Extension of supply to Gopepalli and Nallamada villages ; and | 4,27,500 |
| ii) Extension of supply to Vellamaddi; Charupalle and certain other villages | 4,88,507 |

c) The names of villages included in the schemes referred to, are :

| Scheme : | Villages included. |
|---|---|
| i) Extension of supply to Gopepalli and Nallamada Villages | — Gopepalli and — Nallamada |
| ii) Extension of Supply to Vellamaddi, Charupalle and certain other villages. | — Vellamaddi, — Erraduddi, — Chippalamadugu — Charupalli — and Nagareddipalli |

## SRISAILAM AND POCHAMPADU PROJECTS

997—

2645 Q. — *Sri N. Venkataswamy (Put by Sri M. Pitchayya)* : Will the hon. Minister for Public Works be pleased to state :

(a) whether the technical clearance has been given by the Central Water and Power Commission for the construction of Srisailam and Pochampad Projects ; and

(b) if so, the conditions that are imposed, if any ?

*Sri A. C. Subba Reddy* :

(a) and (b) : An official communication is expected shortly.

(శ్రీ ఎమ్మె పిచ్చయ్య : అధ్యక్ష మహాశయా, ఈ రెండు ప్రాజెక్టులలోను ఏదైనా ఒక ప్రాజెక్టుకు రష్యన్ ప్రభుత్వం సహాయం చేస్తున్నట్లు పత్రికలలో ఇటువంటి వార్తలు వచ్చినాయి. అవి ఎంతవరకు నిజమండి. ఈ శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులకు కావలసిన సాంకేతిక వ్యవహారాలలో సోవియట్ ప్రభుత్వం కొంత సహాయం చేయడానికి ముందుకు వచ్చినట్లు పత్రికలలో కొన్ని వార్తలొచ్చాయి. అది ఎంతవరకు నిజమని మంత్రిగారిని అడుగుతున్నాను.

(శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి : నాకు తెలిసి ఏమి లేదండి.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Sanction రాకపోవడానికి కారణం ఏమిటండి ?

(శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : Sanction రావడానికి పోచంపాడు విషయంలో మైన్ కెనాల్ వెడల్పు తక్కువ చేయిస్తే బాగుంటుంది ఖర్చు జాస్తీ కాదు అన్నారు. ముఖ్యంగా మన ఇంజనీర్లు వెడల్పు ఉండాలి, crop, crop pattern ద్వారా ఒకే month లో మనం both wet and dry cultivation చేయాల్సి వస్తుంది. అప్పుడు నీళ్ళు జాస్తీ కావాలి, అందువల్ల వెడల్పు కావాలి అనే dispute లో అది రాకుండా ఉన్నది. ఇక శ్రీశైలం గురించి అంతా అయినది, ప్రస్తుతానికి 180 T.Mc. of water కే చేయండి అనేటటువంటి దానిని గురించి కొంత తర్జనభర్జన ఈ ప్రభుత్వానికి C.W.P.C, కి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఇప్పుడు పోవంపాడు విషయంలో కెనాల్ వెడల్పు ఎంత అనే సమస్యమీద వచ్చినదన్నారు. అసలు మేజర్ డామ్‌కోసం ఇచ్చింది ఏమిఉన్నది అట్లాగే నాగార్జునసాగర్‌లో కెనాల్సు ఇంకా కొన్ని తగదాలో ఉన్నప్పటికీని major dam construction కు technical sanction ఇచ్చారు. అట్లాగే దీనికి ఇవ్వడానికి అభ్యంతరం ఏమిటి ? ఆ విషయంలో ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

*Sri A. C. Subba Reddy :* This is all one scheme. That is why they expect to give it (sanction) (all, at one time). That is why I said..

మన Agricultural Officer ఒకరు ఇప్పుడు అక్కడకు వెళ్ళారు. ఈ canal crop pattern ఏమైనా చేయడానికి, డబ్బు జాస్తీ ఖర్చు కాకుండా తక్కువగా చేయడానికి వీలుగా ఉండేటటువంటివి అన్నీ చేస్తున్నారు. వెడల్పు తగ్గించడానికి వీలులేదని మన అభిప్రాయం. అది చెప్పి పంపించాము. త్వరగా వస్తుంది అని దానివలన అంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : వారు చెప్పినది నేను అంగీకరిస్తున్నాను. అసలు main points ఏమిటంటే ఇక్కడ two points ఉన్నాయి. (1) canal (2) dam. Dam major issue. Major దానికి sanction ఇచ్చిన తరువాత కాలువ సంగతి తరువాత చూసుకోవచ్చు. Major dam కు ఎందువల్ల delay అవుతున్నది ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :- రెండు ఒకటే, combined గా ఒకటేనండి. రెండూ ఒకటిగా వస్తాయి. Dam ను గురించి objection లేదు. Portion of the dam కెనాల్ గురించి objection ఉన్నది కాబట్టి రెండూ ఒకే దఫా వస్తాయి. మనం దానివల్ల పని నిలుపలేదని మట్టుకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్ ప్రసాదరావు (ఖమ్మం) :- Clearance త్వరలో వస్తుందని చెప్పి మంత్రిగారు చెబుతున్నారు. త్వరలో వస్తుందనుకోవడానికి కారణాలు ఏమిటి? ఎప్పుడు రాష్ట్ర ప్రభుత్వం వ్రాసినది ఈ కాలవ వెడల్పుగా ఉండాలని చెప్పేది, కేంద్రప్రభుత్వంగాని CWPC గాని అంగీకరించి ఏమైనా మనకు తెలియజేశారా ? ఆ తెలియజేసిన ప్రకారం మీద ఆధారపడి వస్తుందని అనుకుంటున్నారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : తెలియజేయ బడినదండి సాధారణంగా ఇవి జరుగుతూనే ఉంటాయండి, ప్రతి రాష్ట్రి లోగాని మన రాష్ట్రంలోగాని ఈ తర్జన భర్జనలు జరుగుతూనే ఉంటాయి. అందువల్ల ఎప్పుడో ఒకప్పుడు తప్పకుండా ఇది

వస్తుంది. ఎందువల్లనంటే minor points మీదనే ఇక్కడ dispute ఉన్నది. Not on major points. Dam మీద ఉంటే ఇన్ని T. M. C. of water కంటె జాస్తి కట్టకూడదు, అంత లెవెల్ కట్టకూడదు అంటే ఏదైనా trouble వస్తే రావచ్చుగాని ఇక్కడ minor points మీద ఉన్నది మన ఆఫీసర్లు పోయి ఉన్నారు. అందువల్ల వెంటనే వస్తుందని నాకు నమ్మకం ఉన్నది.

(శ్రీ టి. కె. ఆర్. శర్మ : అధ్యక్ష, ఈ ఆఖరి ఉప ప్రశ్నకు సమాధానం చెబుతూ ఇన్ని T. M. C. పెట్టుకొనేటటువంటిది major issue కాదని పోచం పాడు గురించి చెప్పారు. కాని శ్రీశైలంగూర్చి చెబుతూ 180 T. M. C. ల కంటె మించి పోకూడదనేటటువంటి ఒక వాదన కేంద్రప్రభుత్వం నుంచి CWPC నుంచి వచ్చినదని అదే main కారణంగా చూపించారు. అటువంటి పరిస్థితుల్లో శ్రీశైలం ప్రాజక్టు ఎత్తు తగ్గించడానికి ఏమైనా వారు ఆదేశించారా; లేకపోతే దాని విషయంలో ఈ ప్రాజక్టు ఎత్తు నిర్మాణంలో ఏమైనా మార్పు వచ్చేదానికి అవకాశం ఉన్నదాండి ?

(శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : ప్రాజక్టు నిర్మాణంలో ఏమీ మార్పు లేదండి. ప్రస్తుతం ఆ టర్బ్‌న్స్ కట్టడంలో 4, 5, 6 అనే విషయంలో 4 కు మనం ఒప్పుకున్నాము. ఆ 4 వస్తాయి.

(శ్రీ కె. రాఘవులు : అధ్యక్ష, పోచంపాడు ప్రాజక్టుగురించి ఈ సంవత్సరం మొత్తం ఒక కోటిరూపాయలు sanction చేసినారు. అయితే దానికి estimate 40 కోట్లు. ప్రతి సంవత్సరం ఒక్కొక్క కోటి ఇస్తే ఎన్ని ఏండ్లు పడుతుంది; ఆ విధంగా చాలకాలం పట్టేటట్లు చేస్తారా లేక ఏమైనా పెద్దమొత్తం కేటాయించి ఎన్ని సంవత్సరాలలో పూర్తి చేస్తారో తెలియజేస్తారా ?

(శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ; ఎంత త్వరగా చేయగలమో అంత త్వరగా చేస్తామండి.

(శ్రీ ఎన్. ప్రసాదరావు : అధ్యక్ష, మంత్రిగారు తమకు ఉన్నటువంటి నమ్మకాన్ని గురించి చెబుతున్నారు. వారి నమ్మకంలో నాకేమీ అభ్యంతరం లేదండి, ఇప్పుడు వారికి నమ్మకం ఉన్నదా లేదా అనేది ఇక్కడ మనముందు ఉన్న ప్రశ్న కాదు. అసలు కేంద్రప్రభుత్వం ఈ కావల వెడల్పు ఉండడానికి వీలులేదని చెప్పిన దానిలో ఉత్తరోత్తరా ఈ ప్రాజక్టును ఇంకా అభివృద్ధి చేసేదానిని extend చేస్తారనే అవకాశంతో, అటువంటి అవకాశం మన రాష్ట్ర ప్రభుత్వానికి ఉండకుండా చేసేదానికోసం ఈ వెడల్పుకేమైనా అభ్యంతరం చెప్పారా ; ఆ అభ్యంతరాన్ని ఇప్పుడు, వానికి, వదలుకున్నారా వారు,

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : Estimate capacity 100 T.M.C. అని కూడ ఒప్పుకున్నారు. దానిలో ప్రస్తుతం 66 కట్టండి, తరువాత with a scope to enlarge it to 100 T.M.C. అనికూడ ఒప్పుకున్నారు, అందువల్ల దానిని గురించి ఏమీలేదు.

శ్రీ జె మల్లారెడ్డి (సుల్తానాబాదు) : అధ్యక్ష, ఈపని ప్రారంభ మవ డంలో ఆలస్యం జరుగుతున్నదని శాసనసభ్యులు అనుకొంటున్నారు. కాబట్టి ఈ అను మతికొరకు ప్రత్యేంగా ఢిల్లీకి పోయి రాకూడదా ?

శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి : వెళ్ళివచ్చాను. discussion అంతే అయింది. Technical గా engineers పోయిఉన్నారు.

శ్రీ ఎన్. ప్రసాదరావు : అధ్యక్ష, 100 T. M. C. capacity కోసం, ultimate గా కేంద్రప్రభుత్వము అంగీకరించిందని చెప్పినారు. వారు suggest చేసినటువంటి ఆ canal ఏదైతే ఉన్నదో అది 100 T. M. C. కి సరిపోయేదేనా?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి : ఇప్పుడు మనం తయారుచేసేది 100 T. M. C. వచ్చినప్పటికి, కూడా ప్రస్తుతము సరిపోతుంది. ఇప్పుడు అంత డబ్బు ఎందుకు, డబ్బు కొంత తగ్గిస్తే తరువాత పెద్దది వచ్చినపుడు చేసుకోవచ్చునని ఉద్దేశము.

## PAYMENT OF GRATUITY TO THE RETIRED EMPLOYEES OF HIGHWAYS DEPT., ONGOLE

998—

**1957 Q—. Sri P. Satyanarayana. [Put by Sri V. Sri Krishna (Mangalagiri)]* Will the hon. Minister for Public Works be pleased to state

*(a)* whether it is a fact that there are still some cases of workers in the Highways Department, Ongole Division, who have not yet been paid their gratuity amount even though they retired during 1955-56;

*(b)* whether it is a fact that those workers who were made permanent in the year 1956 in the above division are not yet brought under provident fund scheme ; and

*(c)* if so, the reasons therefor ?

*Sri A. C. Subba Reddy* :

(a):- No, Sir. No gratuity case relating to work-charged establishment in Ongole Division is pending payment.

(b) & (c) :- With reference to the order issued in G.O. Ms. No. 1968, P.W.D., dated 11-8-1960, the provincialised maistries of Highways Department are eligible to the C.P.F. Scheme. No provincialised maistry has, however, been till now admitted to the C.P.F. Scheme, pending certain clarifications sought for by the Accountant General in regard to the maintenance of the C.P.F. accounts pertaining to them. The Government have since issued orders in G.O.Ms.No.2523, P.W.D., dt 27-12-1963 in regard to the maintenance of the C.P.F. accounts of the work-charged establishment of the Highways Department by the Divisional Officers on the analogy of the orders issued in the case of the work-charged estalishment of the P.W.D.

శ్రీ వి శ్రీకృష్ణ : ఇప్పుడు ఈ work shop విషయంలో "under consideration" అని చెప్పారు. ముందేమో "No" అని సమాధానము చెప్పారు అది ఎందుకు వచ్చిందండి.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : (ఎ) లో ప్రశ్న వేశేనండి (బి) లో G.P.F. Scheme క్రింద అది రాలేదండి.

శ్రీ వి. శ్రీకృష్ణ : (ఎ) లోనె "No" అని సమాధానం చెప్పిన వెంటనే ఈ workshop employment లో ఉన్నవారికి అది consideration లో ఉన్నదని చెప్పుతున్నారు (ఎ) కి సమాధానము చెప్పుతూనె.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : "No" అంటె లేదని, దాన్నిగురించి clear గా అక్కడ ఎటువంటి case లేదు అని. work-charged establishment గురించి, general గా ఉన్నవి. దానికి latest G. O. ఇచ్చారు. అది వెంటనే ఇస్తారు.

శ్రీ వి. శ్రీకృష్ణ : ఇప్పుడు Provident Fund విషయం (b) లో answer చేస్తూ చెప్పారు. Gratuity కి "No" అని (a) లో సమాధానం చెప్పి మళ్ళీ క్రిందేమో "under consideration" for the workshop

employees,అని చెప్పారు. నేను "No" దేనికి,"under consideration దేనికి అని అడుగుతున్నాను.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : అందులో retire అయిన వాళ్ళకు "No" అని, service లో ఉన్నవాళ్ళకు there is still అని.

శ్రీ వి. శ్రీకృష్ణ : Retire అయిన వాళ్ళకు gratuity ఇచ్చేనన్నారు, మళ్ళీ పరిశీలించడం మంచిది.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : Clear గా పరిశీలించి చెప్పుతున్నాను. ఇక్కడ question ఏమిటంటే ?

"whether it is a fact that there are still some cases of work-charged establishment in the Highways Department in Ongole division who have not yet been paid gratuity amount even though they are retired during 1955-56; for that the answer is "No". For the others who are in service I said that the latest orders are there and they will be paid.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : 1955-56 నుంచి ఇస్తామని చెప్పుతాము అని అనుకోవడం, ఆ తరువాత retire అయినవాళ్ళకు gratuity ఎందుకు లేదంటె. ఇప్పుడు ఈ G.O. వచ్చేటట్లయితే ఒక certain date మీరు తీసుకొంటున్నారు. దానికి I.G. కి వ్రాశారు, I.G. దగ్గరనుంచి కాగితాలు రాలేదు, ఆ తరువాత కొందరు retire అయినవాళ్ళకు entitlement ఉంటుంది కదా Government order ప్రకారంగా, కాని ఆ procedure finalise కాలేదు, అందుచేత మీరు ఇవ్వలేదు గనుక వాళ్లకు కూడా "No" అని చెప్పడానికి ఎట్లా వీలుంటుంది?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : "No" అంటె ఇవ్వలేదని కాదు. ఇవ్వలేనిది కాదు అని అటువంటి వాళ్ల లేరు అని. అంటే ఇవ్వకుండా ఉండేవాళ్ళు లేరని.

## FLOOD CONTROL

999—

* 2294 Q—*Sri V. Visweswara Rao (Put by Sri Vavilala Gopalakrishnayya)*:—Will the hon. Minister for Public Works be pleased to state :

(a) whether any additional grants are being sanctioned by the Government to the Panchayat Samithis and Zilla Parishads for the purpose of flood control for the year 1962-63 and 1963-64 ; and

(b) if so, the amount allotted for Zilla Parishad of Krishna District ?

*Sri A. C. Subba Reddy :*

(a) No, Sir.

(b) Does not arise.

(శ్రీ ఎ. సర్వేశ్వరరావు : ఈ వరద నిరోధకానికి సంబంధించినంతవరకు కొంత funds centre కూడా allot చేస్తున్నది. వీటిని assess చేసేటప్పుడు ఈ వరద నిరోధక చర్యలు తీసుకొన్నట్లయితే ఈ ప్రాంతాలలో ఇంత ఆహారాన్ని మనము save చేయగలుగుతాము, దేశానికి ఇంక అర్పించగలుగుతాము అనే basis మీద జిల్లావారిగా data తయారు చేశారు, ఆ statistics ఏమైనా centreకు అప్పజెప్పారా ?

(శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : There is a committee to decide this question. అందువల్ల, priority of the cases వచ్చినప్పుడు అది ఆ కమిటీలో పెట్టవలసి యుంటుంది. If they are more than certain amount i.e. 5-10 lakhs పైన అయితే centre కు పంపించి తీరాలి.

(శ్రీ పి. కోటేశ్వరరావు : ఏటేటా వరదలు విపరీతంగా వస్తున్నాయి, కాలువలు తెగిపోతున్నాయి, పొలాలు కోయ్యలు పడిపోతున్నాయి. అటువంటి వాటికి గాను జిల్లాపరిషత్తుకు grants ఇవ్వలేదు అన్నారు. అసలు అవి బాగు చేయించడానికి committee ని వేశారు, ఆ కమిటీ అవన్నీ పరిశీలించి report తయారు చేసిందా ? ఈ చెడిపోయిన కయ్యలు బాగు చేయడానికి గాని తూములు పూడిపోయి నటువంటి వాటిలో ఆ పూడిక తీసి సక్రమంగా చేసేదానికి గాని ఏమైనా చర్యలు తీసుకొన్నారా ? అవి ఎప్పుడు ప్రారంభిస్తారో తెలియచేస్తారా ?

*Sri A. C. Subba Reddy :* The question is vague, Sir. I want the definite place about which he wants that information.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Flood control అన్నప్పుడు, ఆసలు అది ఏయే పద్ధతులలో తీసుకొంటారు. దానికి criteria ఏమైనా ఉన్నదా ? అది జిల్లాపరిషత్తువరకు పోతుందా. లేకపోతే గవర్నమెంటు level లోనే ఈ flood control major గా తీసుకొంటారా ?

(శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : అసలు ప్రశ్న, జిల్లాపరిషత్తులకేమైనా ఇచ్చారా అంటె, ఇవ్వలేదని చెప్పాము. ప్రభుత్వము దగ్గరనే ఉన్నాయి schemes అన్నీ. ఒక Flood Control Committee అని ఉన్నది. Officers అందరు కలిసి. ఆ కమిటీలో ఇటువంటివి చేయబడతాయి.

## TANK AT THATIMAKULAPALLE

*1000—*

**2326* Q.— *Sri C. D. Naidu (Put by Sri P. Narayana Reddy)* : Will the hon. Minister for Public Works be pleased to state:

whether there is any proposal to construct a tank at Thatimakulapalle, Chittoor Taluk and District ?

*Sri A.C. Subba Reddy :* No, Sir.

## CAUSEWAY ON RIVER PENNAR AT PEDDAMANTHUR VILLAGE

*1001—*

**2528 Q.— Sri G. Narsi Reddy (Put by Sri G. C. Venkanna)* : Will the hon. Minister for Public Works be pleased to state :

*(a)* whether any estimate has been prepared to construct a causeway on River Pennar at Peddamanthur village of Penukonda Taluk, Anantapur District; and

*(b)* if so, the estimated amount and when the work will be started ?

*Sri A. C. Subba Reddy :*

(a) No, Sir.

(b) Does not arise. Owing to paucity of funds, there is no scope of taking up this work in the near future.

YARRAVANKA KALVA SCHEME

*1002--*

**2333 Q.— Sri P. Narayana Reddy:* Will the hon. Minister for Public Works be pleased to state:

*(a)* what is the amount so far spent under famine relief work for Yarravanaka Kalva Scheme (L.S.P. right side channel) Badvel Taluk, Cuddaph District;

*(b)* what is the ayacut under the said Scheme ;

*(c)* what are the reasons for the delay in implementation of the scheme ; and

*(d)* will the Government take immediate steps and complete the work ?

*Sri. A. C. Subba Reddy :*

(a) An amount of Rs. 19,820/- was spent against the estimated amount of Rs. 21,950/-

(b) 450 acres.

(c) The scheme has to be investigated in detail.

(d) The work will have to be taken up after all the formalities are completed.

(శ్రీ పి. నారాయణ రెడ్డి : అధ్యక్ష, నా L. S. P. లో water surplus గా ఉంటె నా schemes తీసుకొంటామని చెప్పినారు. కాని. L.S.P. ఇప్పటికి 4, 5 సంవత్సరాలు అయింది తయారై. Water surplusగా ఉన్నదని engineers కూడా record చేసినారు. కాబట్టి ఈ పథకానికి ఇంకా ఏమి ఆటంకాలు ఉన్నాయో తెలియజేస్తారా ?

(శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి : లేదండి దానికి detailed estimates చేయమని అన్నారు, చేసిన తరువాత ఆలోచిస్తాము.

## MINOR PORT DEVELOPMENT BOARD

*1003—*

**2462 Q.— Sri P. Bapaiah [Put by Sri P. Gunnayya (Kothuru)]*: Will the hon. Minister for Public Works be pleased to state :

(*a*) whether the Minor Port Developmet Board established by the State Government is functioning at present ;

(*b*) if so, the number and names of the members of the said Board ;

(*c*) whether any suggestions have been made by the Committee regarding the development of Minor Ports ; and

(*d*) if so, whether the said suggestions will be placed on the Table of the House ?

*Sri A. C. Subba Reddy :*

(a) Yes, Sir.

(b) (c) & (d) A paper is placed on the Table of the House.

### PAPER PLACED ON THE TABLE OF THE HOUSE

(b) 27 in number including Chairman and the Secretary and Official and the non-official members. The following are the names of the members :

*Chairman :*

1. Minister incharge of Communications, A. P. (ie. M (PWD).
2. State Port Officer, A. P., Kakinada.

*Official Members :*

1. Secretary to Government of Andhra Pradesh Public Works Department or his Deputy.

2. Director of Lighthouses and Lightships, Calcutta (Representing Director-General of Lighthouses and Lightships, New Delhi).

3. Principal Officer, Mercantile Marine Department, Madras (Representing the Director General of Shipping, Government of India, Bombay.

4. Director (Development) Government of India, Ministry of Transport and Communications, Department of Transport (Transport Wing) New Delhi.

5. Divisional Superintendent, Southern Railway, Vijayawada (Representing Railway Transport).

6 Transport Commissioner, Andhra Pradesh (Representing Road Transport).

7. Chief Engineer (Irrigation) Andhra Pradesh (Representing Inland Water Transport).

8. Chief Engineer (Irrigation) Andhra Pradesh (Representing Inland Water Transport).

9. Director of Industries and Commerce, Andhra Pradesh (Representing Development of Trade).

10. Managing Director, Andhra Pradesh, Mining Corporation, Hyderabad.

11. Director Fisheries, Andhra Pradesh.

*Non - Official Members :*

12. Sri Lachmichand Challani,
Representing Federation of the Andhra Pradesh Chamber of Commerce and Industries, Hyd.

13. Sri Y. Venkanna Chowdary,
(Representing the Federation of Andhra Chamber of Commerce,
52, Gopathy Narayanaswamy Road, Madras-17.

14. Sri D. Gopalarao,
Member Representing Godavary Chamber of Commerce, Kakinada.

15. Sri Appanna Subbaiah, B.A.,
Member, Representing Godavary Chamber of Commerce, Kakinada.

16. Sri M. Jagannadha Rao,
Representing Krishna Chamber of Commerce, Masulipatnam.

17. Sri K. Prabhakara Rao,
Assistant Regional Manager (Shipping),
Representing State Trade Corporation of India Ltd., Madras.

18. Sri P. V. Raghavaiah,
Member (Representing Andhra Navika Sangh, Vijayawada (Inland Water Transport).

19. Sri G. V. Subbarao,
(Representing interests of Development of ports Konaseema Development Committee, Amalapuram.)

20. Sri U. Upendragupta,
Representing Vadarevu Port Development Committee, Chirala.

21. Sri V. Kodandarama Reddy,
Thotapalligudur, Nellore District
(Representing Interests of Development of Ports.)

22. Sri N. Bhaktavatsalam M.A., LL.B.,
Member, National Harbour Board, Masulipatnam
(Representing Interests of Development of Ports)

23 Sri Kancherla Sreeramamurty, M.L.A.,
Seetharamaswamy Temple Street, Visakhapatnam.

24. Sri Dantu Bhasker Rao, M.L.A ,
Dantuvari Street, Kakinada

25. Sri M. M. Hashim, M.L.A.,
House No. 11-3-835,
Mallepally, Hyderabad.

(C) & (D) :- The A. P. Minor Ports Development (Reconstituted) met at its first meeting on 29-4-63 at the Port of Vaderu in Guntur Dist. under the Chairmanship of the then M (Bldgs. & Commns.,) and discussed and reviewed issues relating to the several minor ports in A. P. Among the more important suggestions made by the Board were (1) expediting action in consultation with the Govt. of India for the construction of Pier Project at the Port of Vadarevu at an estimated cost of Rs. 37 lakhs.

(2) that the construction of Bridge across the Buckingham Canal at the port of Krishnapatnam be expedited.

(3) that subject to concurrence of the Director General of Lighthouse, New Delhi. Construction works regarding Lighthouse in the ports be taken up the Port Department, Engineering staff with a view to avoid delay.

T. N. CAPOOR,
*Deputy Secretary to Govt.*

(శ్రీ ఎ. సర్వేశ్వరరావు : ఆ కమిటీవారు చాలా ఉపయోగమైన సూచనలు చేశారు. దానిలో"

"That the construction of bridge across the Buckingham canal at the Port of Krishnapuram be expedited and that subject to the concurrence of the Director General of

Light Houses, New Delhi, construction works regarding light houses in the ports be taken up by the Ports Engineering staff with a view to avoid delay.

అది తొందరగా కావలసి రెండు, మూడు సూచనలు చేశారు. దానిననుసరించి, delay లేకుండ ఇంతవరకు జరిగిన కార్యక్రమం ఏమిటి ?

శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి : Delay లేకుండా అంటే—త్వరగా చేయమని బ్రిడ్జ్ కన్‌స్ట్రక్షనుకు plans, estimates, తయారవుతున్నవి. కాగానే దానిని తీసుకొనుటకు ప్రయత్నం చేస్తాము. ఇంకా కొంత foreign exchange కావలసి వచ్చింది. దానిని సెంట్రల్ గవర్నమెంటు డ్రెడ్జర్స్‌కోసం allow చేసింది, ఈ మాదిరిగా జరుగుతోంది.

శ్రీ పి. గున్నయ్య : ఈ టేబుల్ మీద ఉంచిన లిస్టులో 20 మంది మెంబర్సు ఉన్నారు, అందులో 3 శాసనసభ్యులు ఉన్నారు. వెనుకబడిన శ్రీకాకుళం జిల్లాకూడ సముద్ర ప్రాంతమే. కళింగపట్టణం, బారువు వంటి చిన్నరేవులు ఉన్నవి శ్రీకాకుళంనుంచి ఒక మెంబరును తీసుకొనడం, అక్కడ రేవుల అభివృద్ధికి కొంత దబ్బు ఇవ్వడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందా ?

శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి : ఇది మైనర్ పోర్ట్సుగురించి. అక్కడ ఉంటే, improve చేయడానికి ఆక్షేపణలేదు

శ్రీ పి. గున్నయ్య : అక్కడ కళింగపట్టణం ముఖ్యమైన రేవు. ఇది వరకు హైవేస్ మంత్రిగారు వచ్చి చూశారు. ఆరేవు అభివృద్ధికి దబ్బు ఇస్తామన్నారు. ఇండియా గవర్నమెంటుకు వ్రాస్తామన్నారు, ఆ రేవును అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : అది ప్రత్యేక ప్రశ్న కావాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఆ రికమెండేషన్సులో—
"expediting action in consultation with the Government of India for the construction of port of Wadarevu" అని వుంది. వాడ్రేవు ఏస్టేజిలో ఉన్నది.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : ఇంకా అక్కడనుంచి రిప్లై రాలేదు.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు : ఈ మూడు సూచనలు చాల బలీయంగా ఉన్నవి. సంవత్సరంనుంచి చూస్తున్నాము—వ్రాస్తున్నామని మాత్రం సమాధానం వస్తోంది.

ఈ సంవత్సరంలో సంతృప్తికరంగా జరిగిన ప్రోగ్రెస్ ఏమిటి ? Exactly what progress is made during this year ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : ఎస్టిమేట్సు తయారుచేయడం ప్రోగ్రెసేకదా ; ఎస్టిమేట్స్ తయారుచేయాలి, శాంక్షన్ చేయాలి, డబ్బు సమకూర్చాలి. డ్రెడ్జర్స్‌కోసం foreign exchange సంపాదించాము. ఆర్డర్ ఇచ్చియున్నాము. ఇవన్నీ సమకూరిన తరువాత పని చాలదినాలు పట్టుతుంది.

## Fire Service Stations

1004—

* *3119 Q.—Sarvasri K. Appala Naidu and K. Mara Reddy (Put by Sri P. Narayana Reddy)* :— Will the hon. Minister for Home be pleased to state ;

*(a)* the total number of Fire Service Stations in the State ;

*(b)* whether steps will be taken by the Government to establish one fire service station in the headquarters of every Panchayat Samithi or taluka ?

*[The Minister for Law and Information deputised the Minister for Home and answered the questions]*

*The Minister for Law and Information (Sri P. V. Narasimha Rao)* :

(a) Fifty seven, Sir.

(b) As had been mentioned by the Finance Minister of the State, in his speech winding up the budget discussions before this House, in March 1962, it is the intention of Government to establish a fire station at the headquarters of each taluka in the State. At present only 44, out of a total of 172 taluka headquarters in the State, are served by fire stations. Having regard to the present state of the State Government's finances and the huge expenditure involved in establishing each fire station—(about a lakh out of which Rs. 76,950/- will be non-recurring and Rs. 21,500/- will be

recurring)—it will take a number of years before even this ideal could be realised. The establishment of a fire station at the headquarters of each Panchayat Samithi, howsoever desirable it may be, must, therefore, necessarily remain a distant ideal at present.

శ్రీ కె. గురుస్వామిరెడ్డి : ఈ fire-stations వెనుకబడిన కనిగిరి ఆ ప్రాంతాలలో పొదిలిలోగాని, దర్శిలోగాని ఏర్పాటు చేయడానికి లిస్టులో ఉన్నదా ?

శ్రీ పి. వి నరసింహారావు : అధ్యక్ష, గత సంవత్సరం పార్టు 2 స్కీములో 10 fire-stations ప్రారంభించాలని అనుకొన్నాము.—కాళహస్తి, సోంపేట, కావలి, తుని, నూజివీడు, జగత్యాల, గద్వాల్, మెదక్, మంచిర్యాల్, తాండూరు కాని ఎమర్జెన్సీ వచ్చి డబ్బు లేకపోవడంవల్ల పనిచేయుటకు వీలుకాలేదు. ఈ సంవత్సరం మళ్ళీ అధికారులనుంచి సూచనలు—రూల్సు ప్రకారం లిస్టు వస్తుంది. వచ్చినప్పుడు గౌ. సభ్యులు చెప్పిన విషయాలు దృష్టిలో ఉంచుకొనుట జరుగుతుంది.

శ్రీ యమ్. పిచ్చయ్య : మంత్రిగారు చెప్పిన సమాధాన్ని బట్టి ప్రతి తాలూకాకు ఒక fire-station చొప్పున పెట్టాలని ఆలోచన ఉన్నది. విపరీతంగా ఇప్పుడు అగ్ని ప్రమాదాలవల్ల జనం నష్టపోతున్నారు. వారికి ఇచ్చే కాంపెన్సేషన్ వల్ల కొంతడబ్బు అవుతోంది. అసలు ప్రజల ఆర్థిక పరిస్థితులే సరిగా లేక వెనుకబడిన ప్రాంతాలైన శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలో ఎక్కువ fire-accidents జరుగుతున్నవి. ఎమర్జెన్సీ అనే పేరుతో ఈ సమస్యను దాటవేయకుండ తాలూకాకు ఒక స్టేషన్ నెలకొల్పుతారా ?

శ్రీ పి. వి. నరసింహారావు : సమస్యను దాటవేయాలనిలేదు. సోంపేటలో fire-accidents ఎక్కువ జరుగుతున్నవని ఇదివరకే అక్కడ స్టేషన్ నెలకొల్పబడింది. తక్కినవి కూడ తప్పక స్టార్ట్ చేయాలని ఉన్నది. కాని emergency వల్ల డబ్బులేక చేయలేకపోయాము. చేయాలనే ఉద్దేశంతోనే ఉన్నాము.

శ్రీ పి. నారాయణరెడ్డి : 1962 లో చెప్పిన విషయం 1964 లో కూడ పూర్తి చేయలేకపోతున్నారు. ఇది ఏ సంవత్సరంలో పూర్తి చేస్తారో హామీఇస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు : హామీలు ఏమీ లేవు. రు. 5 లక్షలు ఈసారి కేటాయింపుమని మనవి చేశాను. అయిదారు కొత్త స్టేషన్లు ఈ సంవత్సరం తప్పక ప్రారంభం అవుతాయి.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు : డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్సు టౌను, తాలూకా హెడ్ క్వార్టర్సు టౌను, ఒకచో అయితే, డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్సుకు వేరే ఒకటి కేటాయిస్తారా ? లేక ఒకచో ఉంటుందా ? 2) గత సంవత్సరం జరగాల్సినవి ఎమర్జెన్సీవల్ల డబ్బులేక జరగలేదని చెప్పారు. అందులోవి కనీసం అయిదారు ఈ సంవత్సరం brought over చేసి జరుపుతారా ? లేక కొత్తవి ఏర్పాటు చేస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు : ప్రపోజల్సు వచ్చిన తరువాత నిర్ణయం జరుగుతుంది. ఇప్పుడు చెప్పలేను. ఈ పదిలో అయిదు తీసుకుంటారో లేక ఇంకా కంచే more urgent వి ఉంచే వాటిని కూడ తీసుకొనుటకు అభ్యంతరం ఉండదని అనుకొంటాను. 2) డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్సు టౌనుకు సంబంధించిన సర్వీసు ఉంచే అక్కడే తాలూకా హెడ్ క్వార్టర్సు కూడా ఉంచే ఇంకొక సర్వీసు ఉండదు. ఒకేచోట రెండు సర్వీసెస్ అనేది సమంజసంగా ఉండదేమో ?

శ్రీ జి. సి. వెంకన్న : తాలూకాకు ఒక fire-station అని చెబుతున్నారు. రాష్ట్రం మొత్తానికి priority list ఏమైనా ఉన్నదా ? ఏ బేసిస్‌పైన priority ఇస్తున్నారు.

శ్రీ పి. వి. నరసింహారావు : Priority తయారు చేసేటప్పుడు అక్కడ జరిగే fire-accidents incidence చూస్తారు ; అది ఎంతపెద్ద ఊరు, జనాభా ఎంత, కంజెషన్ ఎట్లా ఉన్నది, చుట్టుప్రక్కల పరిస్థితి ఏమిటి, ఇవన్నీ చూచి తయారు చేస్తారు ఈ 172 తాలూకాలలో ఒకేసారి priority list తయారు చేయడంలేదు. అది అవసరం లేదనుకుంటాను. ప్రతి సంవత్సరం ఎన్ని తీసుకోవాలనుకుంటామో, ఆ మేరకు పరిస్థితులు పరిశీలన చేసి priority list తయారు చేయడం జరుగుతోంది ఇప్పుడు 10 స్టేషన్సు మనవి చేశాను. ఈ పది తర్వాత ఇంకా తీసుకోవాలనుకొన్నప్పుడు మళ్లీ list తెప్పించడానికి అభ్యంతరం ఉండదు.

శ్రీ పి. గున్నయ్య : మ్యునిసిపాలిటీ ఉన్నచోట తప్పనిసరిగా ఒక అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేస్తామని ఇదివరకు చెప్పారు. అదే విధంగా ఇప్పుడు ప్రతి మ్యునిసిపాలిటీకి ఒక కేంద్రం ఏర్పాటు చేస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు : ప్రతి మ్యునిసిపాలిటీ అంచే సంఖ్య పెరుగుతుంది. తాలూకా కేంద్రానికి ఒకటి అని అనుకున్నాము. అది ఎప్పుడు సిద్ధిస్తుందో చెప్పలేను. వీలైనంత త్వరలో చేయాలనే ఉద్దేశం ఉన్నది.

శ్రీ ఆర్. సత్యనారాయణ : ఎమర్జెన్సీ దృష్టిలో ముఖ్యమైన పనులు వాయిదా వేయుట బాగుండలేదు, అగ్నిమాపక దళాల గురించి ఎక్కువగా డబ్బు

కేటాయించి ప్రతి తాలూకా సెంటరులో స్థాపించుట అవసరమని మనవి చేస్తున్నాను. అగ్ని ప్రమాదాలవల్ల ప్రజలు చాల నష్టపడుతున్నారు.

*Sri P. V. Narasimha Rao :* What is the answer, Sir, that I can give for that? I have already submitted.

శ్రీ కె. గురుస్వామిరెడ్డి : నెల్లూరులో ఒక అగ్నిమాపక కేంద్రం ఉన్నది. మళ్లీ దగ్గర 30 మైళ్ళలోకావలిలో ఒక కేంద్రం ఏర్పాటు చేస్తున్నారు. కావలిలో జరిగే ప్రమాదాలకు నెల్లూరునుంచి దళాలను తెప్పించడం సులభం. కాని అంతరంతె ఎక్కువదూరం 100 మైళ్ళకుపైన ఉన్న పొదిలి, దర్శి, కనిగిరి కేంద్రాలలో ఏర్పాటు చేయడం అవసరం. పోయిన సంవత్సరం అక్కడ అగ్ని ప్రమాదాలలో మనుషులు కూడ బలిఅయినారు. అయిదారు గ్రామాలు కాలిపోవడం జరిగింది. కనుక కావలిలో కాకుండ కనిగిరి పాంతానికి పరిధాన్యత ఇవ్వాలని కోరుతున్నాను. ఆ విధంగా ఆలోచిస్తుందా ?

*Sri P. V. Narasimha Rao :* I shall make a note of it and send it on.

## Fire Station at Dabalu Kothavalasa village

1005—

* 3120 Q.—*Sri K. Appala Naidu (Put by Sri P. Narayana Reddy) :* Will the hon. Minister for Home be pleased to state :

(a) whether the Government are in receipt of any representation from the residents of Dabalu Kothavalasa village, Visakhapatnam district during 1962-63 for the establishment of a fire station ; and

(b) if so, the action taken by the Government thereon ?

*Sri P. V. Narasimha Rao :*

(a) No, Sir.

(b) Does not arise.

## COMPLAINTS AGAINST THE MUNSIFF MAGISTRATE AT KHAMMAM

1006—

* 2915 Q.—*Sri N. Prasada Rao :* Will the hon. Minister for Law be pleased to state :

(a) whether any complaints have been received against one Sri Sira Hind Kishore, Munsiff Magistrate during his service at Khammam ?

(b) the names of the complainants ;

(c) the nature of the complaints ;

(d) whether enquiry has been made on the said complaints ;

(e) if so, the name of the person who conducted investigation and his designation ;

(f) the findings of the enquiry ; and

(g) the action taken thereon ?

*Sri P. V. Narasimha Rao :* The enquiry is now at a crucial stage and it would not be desirable to divulge all the details of the enquiry. I may submit to the House that the officer is being suitably dealt with at the departmental level

శ్రీ యన్. ప్రసాదరావు : ఈ Complaints ఏ సంవత్సరంలో చేశారు. ఇప్పుడు కనీసం సస్పెండ్ అయినా చేశారా ?

శ్రీ పి. వి. నరసింహారావు : ఈ పరిస్థితులలో దానికి సంబంధించిన వివరాలు చెప్పడంవల్ల inquiry prejudice అవుతుందని భయపడుతున్నాను. I have got all the information. I would promise to the hon. Member that after the enquiry is complete, I will see that the information is sent to him personally.

శ్రీ యన్. ప్రసాదరావు : అటువంటి రహస్య విషయాలు తెలుసుకోవాలని లేదు; prejudice చేయాలని లేదు. ఇది నాలుగయిదు సంవత్సరాలనుంచి సాగుతోంది. ఈ Crucial stage ఎక్కువ సంవత్సరాలు గడవకుండ చేస్తారా ?

*Sri P.V. Narasimha Rao* : Yes, Sir. That is not going to take a long time.

శ్రీ జి. సి. వెంకన్న : ఉద్యోగులను అట్లాగే ఉంచి విచారణ చేయుటలో న్యాయం జరగదు. తప్పుచేశారని తెలియగానే temporary గా suspend చేసి ఎంక్వైరీచేస్తే న్యాయం జరుగుతుంది. అది ఆలోచిస్తారా ?

(No Answer)

REST HOUSE ON UDAYAGIRI HILL.

1007—

*738 (3872)Q.—*Sri K. Ramaiah Chowdary (Nandipad):* Will the hon. Minister for Agriculture be pleased to state:

(*a*) whether the rest house on Udayagiri hill has been demolished ; and

(*b*) if so, whether any proposal is under consideration of the Government to reconstruct the same ?

*The Minister for Agriculture (Sri A. Balarami Reddy):*

(a) Yes, Sir.

(b) The answer is in the negative.

BOTANICAL GARDEN IN ARAKUVALLEY

1008—

*2441 Q.—*Sri Vavilala Gopalakrishnayya:—* Will the hon. Minister for Agriculture be pleased to state :

(*a*) whether the Government of India have suggested to the State Government to organise a botanical garden in Araku Valley ; and

(*b*) if so, the details thereof ?

*Sri A. Balarami Reddy* : (a) Yes, Sir.

(b) Does not arise.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అరకువాలీలో బొటానికల్ గార్డెన్ డెవలప్ చేయాలని సెంట్రల్ గవర్నమెంటు అడిగిందా ? అంటే 'yes' అన్నారు. ఆ details ఏమిటని అడిగితే 'no' అన్నారు. ఆ details లేకుండా ఏమన్నారు ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : ఈమాదిరి బొటానికల్ గార్డెన్ పెట్టాలని వారు అడగలేదు. అక్టోబర్ మాసంలో ఒక న్యూస్ ఐటమ్ "ఇండియన్ ఎక్స్‌ప్రెస్"లో కవిపించింది. అందులో కేంద్రప్రభుత్వంవారు దేశం అంతటా బొటానికల్ గార్డెన్స్ నెలకొల్పాలని ఆలోచన ఉన్నదని ఉన్నది. దానికి పురస్కరించుకొని మేము వారికి వ్రాసినాము. హైదరాబాదులో స్థలం ఇస్తే పెడతారా అని అడిగాము. స్థలం సేకరించండి చూస్తాము, అని చెప్పినారు. అది పరిశీలనలో ఉన్నది. ఇంకా స్థల సేకరణ ఆరంభించలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అరకువాలీలో బొటానికల్ గార్డెన్ పెట్టితే చాల అభివృద్ధి అవుతుంది. అక్కడ ఉన్న వాతావరణ పరిస్థితులకు హైదరాబాదు సిటీ ప్రాంతములోని క్లైమాటిక్ కండిషన్సుకు చాల తేడా ఉన్నది. అందువల్ల హైదరాబాదులో పెట్టుతామంటే వారు జవాబు వ్రాయకుండ ఉన్నారు. అరకువాలీలో ఆ గార్డెన్సు పెంచడానికి మన ప్రభుత్వం అడుగుతున్నదా ?

శ్రీ ఎ బలరామిరెడ్డి : ఆ news item లో అరకువాలీ అని లేదు. Araku or round about anywhere in Andhra Pradesh అని ఉన్నది. అదిచూసి Scientific and Cultural Research Ministry వారికి వ్రాస్తే — స్థలం చూడండి మా experts వచ్చి చూస్తారు. తరువాత నిర్ణయం తీసుకోవచ్చునని వ్రాశారు.

శ్రీ యన్. ప్రసాదరావు : అరకులోయ వేసవికాలంలో విశ్రాంతి తీసుకొనుటకు అనువైనదనే అభిప్రాయం ఉన్నది. దీనిని వేసవికాలపు విశ్రాంతికేంద్రంగా రూపొందించడానికి ప్రభుత్వానికి ఆలోచన ఉన్నదా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : విశ్రాంతి కేంద్రానికి, బొటానికల్ గార్డెన్ కు సంబంధం లేదు.

శ్రీ టి. కె ఆర్. శర్మ : అరకువాలీలో బొటానికల్ గార్డెన్స్ పెట్టే సదుపాయాలను గురించి ప్రభుత్వం ఆలోచించి, అక్కడ పెట్టడానికి వీలుంటే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదిస్తారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : అరకువాలీకంటె, హైదరాబాదు దగ్గరలో ఏ రెండు మూడు ఎందల ఎకరాలలోనో స్థలం ఉంటే పెట్టితే బాగుంటుందని అభిప్రాయానికి

వచ్చినాము. అరకువాలీలో పెట్టకూడదనేది లేదు. అక్కడ కూడ పరిశీలన చేస్తాము. కేంద్రప్రభుత్వంవారు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టడానికి నిశ్చయించుకొని వచ్చినప్పుడు అరకు వాలీ చూపెడతాము, ఇక్కడా చూపెడతాము, వారు ఎక్కడ ఇష్టంవస్తే అక్కడ నెలకొల్పుతారు.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు : మంత్రిగారు వ్రాయుటలో హైదరాబాదు గురించి వ్రాసినట్లు కనబడుతోంది. అసలు అటువంటి వైఖరి తీసుకొనడమే తప్పుగా కనబడుతోంది. దానితోబాటు నాలుగయిదు ప్రదేశాలు మనమే వ్రాసి Case make up చేసి ఉంచినట్లయితే ఏదో ఒకటి జరగడానికి అవకాశం ఉంటుంది. మన కేసును మనమే weaken చేసుకుంటే ఆస్కారం ఏమీ ఉండదు. ఇక ముందైనా ఈ సూచనలు ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : కేసు weaken చేయటం అనేది లేదు. News item చూసి మేమే వ్రాశాము. హైదరాబాదు సమీపంలో ఎక్కడైనా పెట్టితే బాగుంటుందని అభిప్రాయానికి వచ్చి నేనే వ్రాశాను. డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్‌లో, చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్సుతో మాట్లాడితే వారూ అదే అభిప్రాయం ఇచ్చారు అరకు వాలీలో పెట్టితే దూరం, పోషించడం కష్టం, అసలు భూమి దొరకదు, చిక్కుడున్నవి ఇక్కడ ఎక్కడైనా రెండుమూడు వందల ఎకరాలు హైదరాబాదు సమీపములో దొరికితే పెట్టితే బాగుంటుంది అని వ్రాశాను. ఉచితంగా భూమి ఇస్తే ఆక్షేపణలేదు, వచ్చి చూస్తామన్నారు. నాకు హైదరాబాదులోనే పెట్టాలనిలేదు, ఎక్కడ అనువైన స్థలం దొరికితే అక్కడ పెట్టడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ పి. గున్నయ్య : ఈ గార్డెన్సు పెట్టుటకు శ్రీశైలం దేవస్థానం దగ్గర మంచి వాతావరణం ఉన్నది. సంజీవి మొదలైన వనమూలికలు తయారుచేయటానికి ఇదివరకు పూజ్యులు ఆరోగ్య మంత్రిగారు ప్రకటన చేశారు. ఈ గార్డెన్సు శ్రీశైలంలో పెట్టడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : ఇంతవరకు ప్రభుత్వం చేసిన కార్యక్రమం చెప్పాను. శ్రీశైలంవద్ద పరిశీలించాలని సభ్యులు అభిప్రాయం ఉంటే ఆ కమిటీవారు వచ్చినప్పుడు చెబుతాము. కాని ఈ రాష్ట్రం అంతటా అన్ని స్థలాలు ప్రతి జిల్లా చూసి పరిశీలన చేయాలంటే, అసలు ఇది రాదేమో అనే సందేహంగా ఉన్నది.

శ్రీ యన్. ప్రసాదరావు : అరకువాలీ టూరిస్టు సెంటరుగా డెవలప్‌చేయడానికి ప్రభుత్వం ఆలోచించినట్లు తెలుస్తోంది. అందులో బొటానికల్ గార్డెన్‌కూడ పెంచితే ఇంకా దాని importance పెరగడానికి వీలుంటుంది. అందువల్ల అరకు

వాలీయొక్క మొత్తం డెవలప్‌మెంట్‌లో ఈ బొటానికల్ గార్డెన్‌కూడ ఒక భాగంగా చేసి అది ఒక పెద్ద టూరిస్ట్ సెంటరుగా డెవలప్ చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదా?

(శ్రీ ఎ బలరామిరెడ్డి: బొటానికల్ గార్డెన్ అంటే అనేక రకాలైన చెట్లను పెంచుచోటు, దానివల్ల టూరిస్టు సెంటరు పెరుగుతుందని ఆశించను.

## JAPANESE METHOD OF CULTIVATION

*1009—*

* *2850 Q.— Sri N. Prasada Rao*: Will the hon. Minister for Agriculture be pleased to state:

(*a*) the extent of area in State brought under Japanese method of cultivation during 1961-62 and 1962-63:

(*b*) the results obtained by this method; and

(*c*) whether any other country's method has also been studied by the Government to obtain maximum per acre yield?

*Sri A. Balarami Reddy:*

(a) 13.59 lakh acres during 1961-62 and 14.42 lakh acres during 1962-63.

(b) On an average it gave an yield of 25 mds.per acre whereas normal yield under local method is 20 mds. per acre.

(c) Chinese method of Paddy cultivation was tried at some Research Stations, and it was observed that this method requires huge investment and the yield is not commensurate with the expenditure.

(శ్రీ యన్. ప్రసాదరావు: జపానీస్ మెథడ్, చైనీస్‌మెథడ్, కాకుండ ఇంకా ప్రపంచంలో ఏఏ ప్రదేశాలలో ఎటువంటి మెథడ్స్ per acre yield పెంచుటకు use చేస్తున్నారో ప్రభుత్వానికి తెలుసా?

(శ్రీ ఎ. బాలరామిరెడ్డి: I.C.A.R. క్రింద అనేక దేశాల్లో ఉన్న methods, research చేయమంటున్నారు. జపానీస్ మెథడ్ చేస్తున్నాము, చైనీస్

మెథడ్ లాభంలేదని అనుకొంటున్నాము. ఇంకా ఇతర దేశాల methods కూడ వచ్చినప్పుడు మన భూములలో ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎ. రంగారెడ్డి (నాగారం): Japanese method ద్వారా ఎంత ఎక్కువ పంట పండించగలిగినారో చెప్పగలరా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి: Answer లో యిదివరకే చెప్పాను ఫుమారు 4.5 మణుగులు, 2.3 బస్తాల ధాన్యం, జపాన్ పద్ధతి ప్రకారం చేస్తే హెచ్చు అవుతుందనే అభిప్రాయానికి డిపార్టుమెంటువారు వచ్చారు.

శ్రీ జె. మల్లారెడ్డి: మన రాష్ట్రంలో పండించే అన్ని పద్ధతులకన్నా జపాన్ పద్ధతి మంచిది అనుకున్నారా? మంచిది అనుకుంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున దీని సాగు ఎందుకు చేయబడలేదు. ఇందులో ఉండే యిబ్బందులు ఏమిటి?

శ్రీ ఎ. బలరామిరెడ్డి: అన్ని పద్ధతులలో కూడ జపానీస్ పద్ధతి మంచిదే ననే అభిప్రాయం Agriculture Department వారికి ఉన్నది. రాష్ట్రవ్యాపితంగా అన్నిభూములలో పెట్టమంటే అదనంగా కొంత డబ్బు కావాలి. Transplantation అన్నప్పుడు వరుసలు వరుసలుగా line లో నాటేదానికి హెచ్చుగా labour కావాలి. Transplantation లో సమయంలో labour దొరకదు. అందువల్ల రైతులు అంత ఉత్సాహంగా ముందుకు రారు. అది ఒకటే కాదు ఎరువు వేయాలి. పచ్చిఆకు వేయాలి. అందుచేత యితర విధానాలను అవలంబిస్తున్నారు. ఒకే period లో line sowing, transplantation చేయాల్సిన అవసరం ఉన్నది. కాబట్టి రైతులు అంత ఉత్సాహకరంగా ముందుకు రాలేదు. అందువల్ల రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి భూమిలోకూడ చేసేదానికి వీలు కలుగలేదని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. నారాయణస్వామి (పొదిలి): మన రాష్ట్రంలో పోయిన సంవత్సరం ఎన్ని ఎకరాలు జపాన్ పద్ధతిలో సాగు అయినదో తెలియజేస్తారా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి: 14 లక్షలకు పైగా సాగుచేశాము అని చెప్పాను.

శ్రీ పి. నారాయణరెడ్డి: మంత్రిగారు చెపుతూ రైతులు ఈ పద్ధతికి ముందుకు రాలేదు అని అంటున్నారు. ఈ పద్ధతిని వరినాటు వేసేదానికి రైతులను ప్రోత్సహించేందుకు ఎరువులు free గా supply చేసేదానికి పూనుకుంటారా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి: ఎరువులు దీనికని free గా supply చేయడం లేదు. Demonstration plots అని, interim manuring scheme అని ఆ నేక స్కీములు క్రింద యిస్తున్నాము. జపాన్ పద్ధతి నాటిన వారికని ఏమీ

లేదు. మనం చేసేటటువంటి కార్యక్రమం ఉన్నది. రైతులకు యిది ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆదనంగా పంట పండుతుంది. కాబట్టి department వారు పోయి పదేపదే చెప్పడం, వారిని ఒప్పించడం ఎక్కువగా చేయించడం జరుగుతోంది.

## EMPLOYMENT TO THE CRIPPLED PERSONS THROUGH EMPLOYMENT EXCHANGES

1010—

*2482 Q.— *Sarvasri K. Guruswamy Reddy and N. Venkatswamy (Paruchuru)* : Will the hon. Minister for Labour and Transport be pleased to state :

(a) whether any crippled persons have been provided employment through Employment Exchanges in the State during 1963 ; and

(b) if so, the districtwise number of persons provided with employment ?

*The Minister For Labour and Transport (Sri B. V. Gurumurthy)* : (a) Yes, Sir.

(b)

| Name of Exchange | No. of persons placed |
|---|---|
| Hyderabad | 83 |
| Warangal | 2 |
| Nalgonda | 1 |
| Khammam | 1 |
| Nellore | 4 |
| Cuddapah | 4 |
| Chittoor | 1 |
| Srikakulam | 1 |
| Guntur | 2 |
| Nagarjunasagar | 1 |
| Total | 100 |

(శ్రీ కె. గురుస్వామిరెడ్డి : ఎలాంటి ఉద్యోగాలు యిచ్చారో చెప్పగలరా ?

శ్రీ ఆర్. సత్యనారాయణ : అధ్యక్ష, పి.డబ్ల్యు.డి. మంత్రిగారు ప్రవేశ పెట్టిన డిమాండ్లు రాష్ట్ర బడ్జెటులో మూడింట రెండు వంతులున్నది. శ్రీకాకుళంజిల్లా వెనుకబడిన ప్రదేశం. వంశధార ప్రాజెక్టుకై నూరు సంవత్సరాలుగా ఆక్కడ ఆందోళన చేస్తున్నాము 1961 లో నేరెడువద్ద స్కీము ప్రారంభించారు. అయిదారు లక్షలపైగా ఖర్చుచేసారు. ఈ సంవత్సరం ఒక్క రూపాయలే కేటాయించారు. ఇది చాలా తక్కువ ఇలాగే కొనసాగితే ఎన్ని సంవత్సరాలు పడుతుందో చెప్పలేము. రైతులు చాలా బాధపడవలసి వస్తున్నది. అయిదారు సంవత్సరాలుగా నీరులేక వర్షాలు లేక చాలా బాధపడుతున్నారు. అందువల్ల గొట్టువద్ద రిజర్వాయరుకు వెంటనే శంకుస్థాపన చేయించి 1964—65 వ సంవత్సరంలో ప్రారంభించాలని మనవి చేస్తున్నాను ఈ సంవత్సరం పంటలులేక వరసన్నపేట, పెక్కులి తాలూకాలలో చాలా బాధ పడ్డారు. శ్రీకాకుళం జిల్లాలో చాలా ముఖ్యమైన ఈ నది విషయమై ఏమీ శ్రద్ధ తీసుకోవడంలేదు. రెండున్నర లక్షల ఎకరాలకు సీరుపారే ప్రాజెక్టు గురించి ప్రభుత్వం వారు చర్య తీసుకోకపోవడం చింతించవలసిన విషయం. గౌరవనీయులైన మంత్రిగారు 1962 సంవత్సరంలో శ్రీకాకుళంలో ఇరిగేషను కాన్ఫరెన్సుకి హాజరై ఈ ప్రాజెక్టు విషయమై తక్షణమే చర్య తీసుకుంటామని చెప్పారు. కాని ఈ సంవత్సరపు బడ్జెటులో ఒక లక్షరూపాయలు కేటాయించినందువల్ల అసమానాస్పదముగా ఉంది— ఎప్పటికైనా ఈ ప్రాజెక్టు అవుతుందా అని. అందుకని వెంటనే 64—65 లో at least కాలువలైనా త్రవ్వి రైతులకు మవళ్ళంతి కలగజేయ ప్రార్థిస్తున్నాము. శ్రీకాకుళం జిల్లాలో చాలా ఎక్కువ చెరువులున్నాయి. 18 వేల చెరువులున్నాయి. ప్రభుత్వంనుంచి ఎస్టేట్లలో ఉన్న చెరువులు మరమ్మతులు లేక చాల హీన స్థితిలో ఉన్నాయి. అందుచేత ఈ సంవత్సరం మంత్రిగారు మా జిల్లాకి కొంత మొనరు ఇరి

గేషను గ్రాంటు ఇచ్చారు. చాలదు, ఎక్కువగా యివ్వాలని కోరుతున్నాను. ఎక్కువ చెరువులున్నాయి. చాలా మరమ్మతు చేయవలసి ఉన్నది. Taken over estates లో చాలా Tanks ఉన్నాయి. ఎక్కువ డబ్బు allot చేసి మా జిల్లాలో చెరువుల పని ప్రారంభించాలని మనవి చేస్తున్నాను. P.W.D లో అనేకమైన సెక్షనులున్నాయి Special Investigation Branch, Special Divison—Minor Irrigation Branch, Flood Divsion అని ఎన్నో ఉన్నాయి. ఏ చెరువుల గురించి ఎక్కడికి వెళ్లాలో తెలియడంలేదు. అందుచేత ఒక జిల్లాకు ఒక డివిజను పెట్టి ఒక Executive Engineer కి యిస్తే ఆ డివిజనులోనే ఆ జిల్లాకు సంబంధించిన పనులన్నిటిని చేస్తే అందరికీ అనుకూలంగా ఉంటుంది ప్రతివారు చెప్పుకోవడానికి అవకాశం ఉంటుంది, అందుచేత ఒక డివిజను పెట్టి దానిక్రింద సబ్-డివిజన్సు చేసి అసిస్టెంటు ఇంజనీర్లను పెట్టి పనిచేస్తే తరువాత చెక్కు లిచ్చేపవరును పెంపరరీగా ఇవ్వడం వల్ల చెక్కులు cash కాకపోవడం శోచనీయం అందుచేత చెక్కులిచ్చే విధముగా అసిస్టెంటు ఇంజనీర్లకు పవరు యివ్వవలసిందిగా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. మా జిల్లాలో రోడ్లు వేసినారు. అవి మట్టి రోడ్లు ఇంకా మెటలింగు లేదు. అందు వల్ల మా జిల్లాకు ప్రత్యేకంగా మంత్రిగారు కొంత పొమ్మను allot చేసి రోడ్లు మరమ్మత్తు చేస్తారని ఆశిస్తూ ముగిస్తున్నాను

(శ్రీ జి బాపనయ్య : అధ్యక్ష, మన బడ్జెటు ప్రతిపాదనలు అన్నింటి కంటె యీ డిమాండు చాలా ప్రధానమైనది. ఎందుచేతనంటే ఆంధ్రదేశము వ్యవసాయికదేశం. ఇది, వ్యవసాయాన్ని రహదారులను అట్లాగే ఎలక్ట్రిసిటీని ప్రజలకు సమకూర్చే ఉద్దేశ్యముతో ఏర్పాటు చేయబడినది. అందుకని ఈ విధానం రైతులకు అనుకూలంగా చక్కగా కొనసాగుతోందా లేదా, లేకపోతే ఏరకంగా చేయాలని పరిశీలించవలసిన అవసరం ఉంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు గురించి తీసుకుందాం. ఇప్పటికి 69% వరకు కార్యక్రమం కొనసాగింది. ఈ పక్కీలో కొనసాగితే ఎంతకాలం పడుతుందని ఆలోచించాలి. అంతేకాకుండా. ఈ ప్రాజెక్టుక్రింద మొత్తం 80 లక్షల ఎకరాలు సాగవుతుందని ప్రకటించారు సాగవుతూఉంటే ఏ ఏ జిల్లాలవారికి ఎన్నెన్ని ఎకరాలు సాగవుతుందో ప్రభుత్వం చెప్పవలసిన అవసరముంది ఎందుకంటే కొంతమంది పశ్చిమ గోదావరిలో చింతలపూడి తాలూకా ఎర్రకాలువవరకు వెళ్లతుందన్నారు. మాజివీడు తాలూకా (కృష్ణాజిల్లా)లో అంతా పాగుతోకి వస్తాయన్నారు. వెల్లూరుజిల్లాలో

అన్నీ తాలూకాలు వస్తాయనుకుంటున్నారు. ఆ రకంగా ప్రతివారు మా తాలూకాకు, మా తాలూకాకు, మా తాలూకాకు వస్తుందని అనుకుంటున్నారు. అందుచేత 30 లక్షల ఎకరాలలో ఏ జిల్లాకు ఎంతెంత ఉందో ప్రకటిస్తే దానితో తృప్తిపడి ప్రజలు ఊరుకోవడానికి వీలుంది. Ambiguity పెట్టి, చింతలపూడి తాలూకా ఎర్రకాలువవరకు వస్తుందని అప్పుడు మంత్రిగారు ప్రకటించారు ఇప్పుడు మంత్రిగారు సుబ్బారుపేట అవతలవరకు పోతుందని ప్రకటించారు. ఇవన్నీ తేలవలసిఉంది. వస్తుందో రాదో తేలిపోతే గాని రైతాంగం నిశ్చయంగా ఉండడానికి తరువాత ఆ ప్రాంతానికి మైనర్ ఇరిగేషన్ స్కీములపై కేంద్రీకరించడానికి వీలుపడుతుంది. అది తేల్చి చెప్పవలసినదిగా కోరుతున్నాను. వంశధార ప్రాజెక్టు ఉంది. నీరడిదగ్గర బారేజి కట్టాం అన్నారు. ఈ శాసనసభలోనే ఇంకోమిత్రులు ఏమి చెప్పారంటే ఇంకోచోట ఒక బారేజి కడితే సరిపోతుందని అన్నారు. రెండు బారేజిలతో వంశధార ప్రాజెక్టు అయిపోతుందా ? గొట్టెదగ్గర రిజర్వాయరు ఉందా లేదా ? లేక నెల్లూరుదగ్గర పెన్నకు కట్టినట్లు two diversions ఏర్పరచి తృప్తిపడవలసినదేనా ? ఇది తేల్చకుండా ఈ సమస్యను రావణాసురుడి కాష్ఠం మాదిరి ఉంచకూడదు. ఏదీ తేల్చకుండా జనాన్ని సందిగ్ధంగా ఉంచడం మంచిదికాదు. ఆదికూడా తేల్చవలసినదిగా కోరుతున్నాను. తరువాత రాజోలిబండ పథకం గురించి చెబుతాను. మన ఆంధ్రదేశం —దురదృష్టం ఏమోకాని మన ప్రాజెక్టుల head works అన్నీ యితర రాష్ట్రాలలో ఉన్నాయి. రాజోలిబండ యొక్క head works మైసూరు రాష్ట్రంలో ఉండడంవల్ల రాజోలిబండ రైతాంగం రెండు సంవత్సరాలనుండి సరియైన నీరులేక యిబ్బంది పడ్డారు. అగ్రిమెంటు ప్రకారం కాలువలో నీరు వదలకపోవడంవల్ల head works వారి చేతులలో ఉండడంవల్ల రాజోలిబండ రైతులు యిబ్బందిపడ్డారు అందుచేత అగ్రిమెంటు అమలు జరుపుతున్నారా లేదా ? దాని విషయం ఏరకంగా ఉందని ప్రభుత్వం ఆలోచించవలసిందని కోరుతున్నాను. కడెం ప్రాజెక్టు 1949 లో ప్రారంభించబడి 1956 లో పూర్తి అయినది. మరల 6 లక్షలవరకు ఈ సంవత్సరం కేటాయిస్తున్నారు. మరి పని ఎప్పుడు ప్రారంభమవుతుంది ? ఇదివరకు ఎన్ని కాలువలు త్రవ్వినారు ? అంతేకాదు. పూర్తి అయినది. కొట్టుకొనిపోయినది. మరల ఎక్కువ గ్యారంటీగా ఉండడానికి ఎక్కువ నీరు యివ్వడానికి కడుతున్నారని అంటున్నారు. ఇదివరకు పెద్ద disaster జరిగింది. కాబట్టి వివరాలు అసెంబ్లీకి కూడా తెలియవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. దాళవా సంగతి కృష్ణా, గుంటూరు జిల్లాలలో నిర్ధారణగా లేకపోవడంవల్ల మా గ్రామా

వికి, మా గ్రామానికి, మా గార్మికి అని ఎగబడడం, నారు పోసుకున్నవారికి దాళవా వస్తుందో రాదో తెలియదు. అయోమయస్థితిలో ఉంది. ఫలానా ప్రాంతానికి దాళవా యిస్తామని ప్రకటించిన తరువాత మార్చకుండా ఉండడం చాలా వ్యాయం అని మనవి చేస్తున్నాను. దాళవా ప్రకటించని భూములైనా మొగలో ఉన్నవారికి నీరు దొరుకుతుంది. చివరి వాడికి నీరులేకుండాపోతుంది. అందువల్ల యిదమిద్ధమైన ప్లాను ఉండాలి. మాకు కొల్లేరు అనే కొలను ఉంది. దానికిందట దాళవాకు లాయకీ అయిన భూమి 40 వేల ఎకరాలుంది, అక్కడ రైతాంగానికి కాకుండా నాలుగైదు ఇంజన్లు పెట్టుకున్న ఇంజనుదార్లకు యిస్తున్నారు. రైతు పడిబస్తాలు పండిస్తే 5 బస్తాలు ఇంజనుదారుకి పోతుంది. పెట్టుబడికిందట, నారుకిందట, దున్నపోతుకిందట పోగా ఒక బస్తా అయినా మిగలదు. చేసినవాడు నెత్తిమీద గుడ్డవేసుకొని ఏడుస్తూ వెళ్ళవలసి వస్తున్నది. ఇదికూడా పెటిలు కావడంలేదు. కళా వెంకటరావుగారి దగ్గరమంచి మనవి చేస్తున్నాను. కొల్లేరు issue ఏదోరకంగా పెటిలు చేయండి. నాలుగైదు ఎకరాలు రైతాంగానికి యివ్వండి, మొట్టమొదట పంట కాకపోయినా దాళవా పంటకైనా వనికి వస్తుందని చెబితే ఇంజనుదారుకే యిచ్చే విధానం కొనసాగిస్తున్నారు. ఆ విధానం దిద్ద వలసిన అవసరముందని మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

మా దివి తాలూకా విషయము. నేనే కాకుండా మన హెల్త్ మినిస్టరుగారు కూడ ఆ ప్రాంతమునుంచే వచ్చారు. ప్రతి సంవత్సరము వర్షాలు ఎక్కువగా కురవడమువల్ల కొన్ని ప్రాంతాలు మునిగిపోతున్నవి. గుండేరు అయిపంపూడి అనే రెండు drains వున్నవి. ప్రతి సంవత్సరము సెప్టెంబరు-అక్టోబరు నెలలలో పొంగి పొలాలను ముంచుతున్నవి. 10,12 గ్రామాలు మునిగిపోవడము దానికి రెమిషన్ ఇవ్వడం జరుగుతున్నది. రెవెన్యూ మినిస్టరుగారు, ఆ పీ వర్క్స్ మెంబర్సు వెళ్ళి చూస్తున్నారు సరిగా చేస్తాము అని అంటున్నారు. కాని గుండేరు ముంపు పోవడము లేదు. రైతాంగానికి పీరు వప్లయ్ చేయడము ఎంత ముఖ్యమో మురుగునీరు పోయే పదుపాయము కూడ అంత ముఖ్యమే లేకపోతే పంటలుపండవు. మాజేడు, దానవ్వపేట, ఎండకుదురు మొదలైన 10,12 గ్రామాలు వర్షాకాలం ప్రతి సంవత్సరము ఇబ్బంది పడుతున్నారు. పంటలు వంతక పొలాలు అమ్ముకొని వెళ్ళిపోయే పరిస్థితి వచ్చినది. గుండేరును త్రవ్వించండి అంటే ఎవరూ చేయడములేదు. మన దగ్గిలో పడేసోటు కాబట్టి త్రవ్వించలేము అని అంటున్నారు. ఆ క్కడ పెట్టిని

తియించాలంటే dredgers లేవు. Foreign exchange లేదు కాబట్టి ఏమీచేయ లేము అని అంటున్నారు. ఆ రకమైన నెపముతో దీనిని ఇట్లా చేయడము మంచిది కాదు ఈ గుండేరును ఒక ప్రాంతములో లింగంకోడు అని పిలుస్తారు. ఇక్కడ ఒక రహదారి వుంది, కర్లేపల్లి లో శివరాత్రి ఉత్సవము జరుగుతుంది. గుండేరుకు వంతెన కట్టడానికి మాజేడు పంచాయతీవారు ప్రభుత్వముపద్ద కొంత డబ్బును డిపాజిట్ చేయా లని చెంటున్నారు. ఎక్కువగా డబ్బును పంచాయతీ బోర్డువారు ఇవ్వలేకపోవడము వల్ల ప్రభుత్వము దానిని గుర్తించి చేయడంలేదు. రాకపోకల సౌకర్యము లేక ప్రజలు ఇబ్బందిపడుతున్నారు దానిని గురించి ఆలోచించాలని కోరుతున్నాను

ఇక విద్యుచ్ఛక్తి విషయము. ఇండ్లకు విద్యుచ్ఛక్తిని ఇవ్వాలని అనడములేదు కాని ఒక గ్రామానికి ఇస్తారు. మరొకగ్రామమునుంచి wires పోతున్నా ఈ రెండవ గ్రామానికి విద్యుచ్ఛక్తిని ఇవ్వరు. ఉదాహరణకు మా ప్రాంతములో నిడుమోలు గ్రామానికి విద్యుచ్ఛక్తి ఇచ్చారు, దాని ప్రక్కనున్న మంతిర్రిపాలెంనుంచి తీగలు పెదముత్తేవి గ్రామానికి పోతున్నవి. కాని ఆ మధ్యన వున్న గ్రామాన్ని మినహా యించారు. వారు డబ్బుకూడ కట్టారు.వారి గ్రామములో నుంచి తీగలు వెడుతున్నప్పటికి, ఆ మధ్యనున్న గ్రామానికి విద్యుచ్ఛక్తిని ఇవ్వకపోవడము మంచిదికాదు. దేవరకోట అనే గ్రామమువుంది.వారు రు. 3500/- deposit చేశారు. ఇటు బ్రహ్మయ్యగారి గ్రామమైన ఘంటసాలకు విద్యుచ్ఛక్తి వుంది. అటు చల్లపల్లికి వుంది ఈరెండు గ్రామాల మధ్య దేవరకోట వుంది తీగలు ఈ గ్రామము మీదుగా పోయినప్పటికి ఆ గ్రామానికి విద్యుచ్ఛక్తి లేదు. ఏ గ్రామమునుంచి తీగలు పోతున్నవో ఆ గ్రామానికి కూడ విద్యుచ్ఛక్తిని ఇవ్వడము మంచిది. ఎగువకు వెళ్ళి ఇవ్వడం మంచిదికాదు. ఈ విషయములో మంత్రిగారు తగిన శ్రద్ధ వహించాలని మనవి చేస్తున్నాను. ఇక రహదారుల విషయము. కొన్ని సిమెంటు రోడ్లను sanction చేస్తున్నారు. కొన్ని ఇతరముగా చేస్తున్నారు. దానికి basis ఏమిటనేది ఆలోచించాలి. మా దివి తాలూ లోని నాగాయలంకనుంచి మచిలీపట్టణానికి ఒక రోడ్డు వుంది. వర్షము వచ్చినపుడు రోడ్డుకు గండ్లుపడి రాకపోక సౌకర్యాలకు ఇబ్బంది కలిగి బస్సులు ఆగిపోయే పరిస్థితి వుంటున్నది. ఆ రోడ్డును బాగుచేయడములేదు Highways క్రింద వున్న అటు వంటి రోడ్లను ప్రభుత్వము సమాన దృష్టితో చూడవలసిన అవసరము వుంది. కొన్ని మార్గాలలో ఎక్కువ అభివృద్ధి, కొన్ని మార్గాలలో తక్కువ అభివృద్ధి, పనికిరాదు.

Highways, Electricity Departments లో అనేకమంది చిన్న ఉద్యోగస్థులున్నారు. వీరిని work-charged క్రింద పెట్టడమువల్ల పర్మనెంటు చేయడము లేదు. వారికి dearness allowance ఇవ్వడములేదు. పెంచిన కరువు భత్యమును ఇవ్వడంలేదు. N.M.R workers క్రింద వుంటున్నారు. ఇతర డిపార్టుమెంట్సులో వున్న workers ని ఏ రకముగా పెర్మనెంటుచేసి అవకాశాలు కలుగచేస్తున్నారో అదే రకముగా వీరి విషయములో కూడ సానుభూతితో మంత్రిగారు ఆలోచించాలని,ఆ రకమైన సదుపాయాలను కలుగచేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ టి. సన్యాసినాయుడు (గజపతినగరం): అధ్యక్ష, P. W. D. మినిష్టరుగారు ప్రవేశపెట్టిన పద్దును బలపరుస్తున్నాను. గత సంవత్సరము సుమారు 100 కోట్ల రూపాయల విలువగల ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసుకొనడము ప్రశంసించవలసిన విషయము. వ్యవసాయ రంగానికి పనికివచ్చే నీటివనరుల విషయములో అయితేనేమి, పరిశ్రమల అభివృద్ధికి రావలసిన పవరు విషయములో అయితేనేమి ప్రభుత్వము ప్రత్యేక శ్రద్ధ తీసుకొన్నందుకు మరొకసారి అభినందిస్తున్నాను. ఈ బడ్జెటు అంతా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముపైన పెట్టుకొనడమువల్ల కార్యము అంత సజావుగా సాగేదానికి అవకాశము వుండదేమో అని అందోళన చెందక తప్పదు. నాగార్జునసాగర్ వంటి పెద్ద ప్రాజెక్టులను కేంద్రప్రభుత్వము తీసుకొనేదానికి ప్రయత్నము చేయాలి మంత్రివర్గమే కాకుండా, అందరము కృషిచేస్తే ఈ కార్యక్రమము నిర్విఘ్నముగా కొనసాగించుకొనే దానికి అవకాశము వుంటుంది. నీటివనరులను అభివృద్ధి చేసుకొంటే ఆహార కొరతను తీర్చేదానికి అవకాశము వుంటుందని ప్లానింగు కమీషన్ ఈమధ్య ఒక సూచనను చేయడం జరిగింది. ఈ విషయమును ప్రభుత్వము పరిశీలనచేసి దేశవ్యాప్తముగా ఈ కార్యక్రమానకు ప్రాధాన్యత ఇవ్వాలని మనవి చేస్తున్నాను. ఏ కార్యక్రమాలలో ఏ లోటు వుందో చెప్పలేను. కాని కొన్ని ప్రాజెక్టులు ప్రారంభోత్సవము కాక పూర్వమే కూలిపోవడము జరుగుతోంది. విశాఖపట్టణము జిల్లాలో డెంకాడ ప్రాజక్టును 17 లక్షలు ఖర్చుపెట్టి కట్టారు. మంత్రిగారు ప్రారంభోత్సవము చేశారు కాని అదే సంవత్సరములో ఈ ప్రాజెక్టు కూలిపోయింది. అందువల్ల ఇటువంటి నష్టానికి గురికాకుండా వుండే పరిస్థితులను ఆలోచించవలసిన ఆవశ్యకత వుందని మనవిచేస్తున్నాను. విశాఖజిల్లాలో పెద్ద ప్రాజెక్టులు ఏమీ లేవు గోస్తనీ, కారద మొదలైన చిన్న నదులున్నవి. మేఘాద్రిగడ్డ స్కీము మొదలైన స్కీములు వున్నవి. ఈస్కీమును irrigation purposes కొరకు వినియోగించుకోకుండా ఈ నీటిని విశాఖలో పరిశ్రమలను అభివృద్ధిచేసుకోడానికి తరలించాలనే దృష్టితో వున్నట్లు ముఖ్యమంత్రిగారు తమ బడ్జెటు ప్రసంగములో తెలియచేశారు. చాలా మంచి

షము. పరిశ్రమలు విశాఖపట్టణములో అభివృద్ధి కాకూడదనే సంకల్పము నాదికాదు. వెనుకబడిన జిల్లా కాబట్టి వ్యవసాయరంగానికి ఉపయోగించే ఈ ప్రాజక్టులను ప్రత్యేకించి, గోదావరి జలాలను విశాఖపట్టణానికి తరలించి పరిశ్రమల అభివృద్ధికి కావలసిన కార్యక్రమాలను రూపొందిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను 3 ప్రాజెక్టుల క్రింద 7,8 కోట్లు ఖర్చుపెట్టవలసి వుంటుంది. అంతే డబ్బును ఖర్చు పెడితే గోదావరి జలాలను తరలించవచ్చునని నాకు తెలిసిన భోగట్టా. ఈ విషయములో మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధను తీసుకోవాలని, ఈ లోటు రాకుండా చేయాలని మనవి చేస్తున్నాను. నిజానికి వారు మంచి సహకారము చేశారు గోస్తనీ నదీజలాలను విశాఖపట్టణానికి మంచినీటి కోసము తీసుకొనిపోయినపుడు అప్పుడున్న ఆయకట్టుకు కూడ నీరు ఇవ్వకుండా వున్న పరిస్థితి ఏర్పడింది.

దాని విషయములో ఎ. సి. సుబ్బారెడ్డిగారు, వెంకట్రామయ్యగారు శ్రద్ధతీసుకొన్నందుకు ప్రజలు హర్షాన్ని ప్రకటించారు. అందువల్ల ఆ ప్రాంతాలలో తీరనినష్టం వాటిల్లకుండా తప్పనిసరిగా శ్రద్ధతీసుకొని చర్యలు తీసికోవలసిందిగా మరోసారి మనవి చేస్తున్నాను. మా జిల్లాలో గంభీరగడ్డ రిజర్వాయర్, డెంకాడ ప్రాజెక్టు కట్టారు. గంభీరగడ్డనుండి విశాఖ పట్టణానికి నీరు తరలించగా వున్న ఆయకట్టు చాలా తక్కువ. ఇంతకుముందు మనవి చేసినట్లు డెంకాడ ప్రాజెక్టు పోయింది. ఈ రెండింటికి 27 లక్షలు ఖర్చుపెట్టారు. మా విశాఖపట్టణం జిల్లాలో వేరే ప్రాజెక్టులు ఏమీ లేవు. తాండవ, వరహా మాత్రం ఇచ్చారు. వెనుకబడిన విజయనగరం ప్రాంతంలో ఏవిధమయిన ప్రాజెక్టులు నిర్మాణం చేయటానికి ప్రయత్నం చేయలేదు. బెజవాడ గోపాలరెడ్డిగారు, సంజీవయ్యగారు ముఖ్యమంత్రులుగా వున్నప్పుడు ఆ ప్రాంతానికి వచ్చి చూసి బ్రహ్మాండమయిన ప్రాజెక్టు—తప్పనిసరిగా రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్పిస్తామని వారు, మూడవ ప్రణాళికలో చేర్పిస్తామని వీరు చెప్పారు. మొత్తంమీద ఏ కార్యక్రమమూ జరుగకుండా వుంది ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సూపరెంటెండింగ్ ఇంజనీరు రికమెండ్ చేశారు. గవర్నమెంటు దగ్గర చాలాకాలంనుండి పెండింగ్‌గా వుంది. కాబట్టి ఇది తప్పనిసరిగా పరిశీలన చేయించి ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చి ఈ ప్లానులో చేర్పిస్తే ఆ ప్రాంతానికి న్యాయం చేకూర్చినవారవుతారని నేను మనవిచేస్తున్నాను. అదేవిధంగా గడిగడ్డ ప్రాజెక్టు స్కీము వుంది. అదేవిధంగా ఏడువంపులగడ్డ అనే ప్రాజెక్టు ఇన్వెస్టిగేట్ చేశారు. ఈ మూడు ప్రాజెక్టుల విషయంలో పూర్తిగా శ్రద్ధతీసుకొని తప్పనిసరిగా ఏదోఒకటి నెరవేరుస్తారని ఆశిస్తున్నాను.

ఒక విద్యుచ్ఛక్తి విషయం చూస్తే రూరల్ ఎలక్ట్రిఫికేషన్‌కు కోటి రూపాయలు కేటాయించినట్లు తెలుస్తున్నది. దానిని వినియోగించేటప్పుడు ఒక విషయం ఆలోచించాలి. ఆ ప్రాంతంలో కమ్మర్షియల్ క్రాప్స్ చాలా వున్నాయి. స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌ను డెవలప్‌చేస్తే బాగుంటుంది. ఖండసారి షుగర్ ప్లాంట్స్ మొదలైనవాటికి విద్యుచ్ఛక్తి లేకపోవటంవల్ల అవి స్థాపించడానికి వీలులేకుండావుంది. కమ్మర్షియల్ పర్పస్‌కోసం ఏదైనా గ్రామం ముందుకువచ్చి ఒక కార్యక్రమం చేపట్టినప్పుడు తప్పని సరిగా దానికికూడా ఇది వర్తించేటట్లు చేస్తే చాలా రైతులుంటారు, కూలి ప్రజానీకానికి సహకారంచేసినవారవుతారు. కనుక దీని విషయంలో ప్రత్యేకశ్రద్ధ తీసికోవాలని మనవిచేస్తున్నాను గజపతినగరం నియోజకవర్గంలో 80 వేలకు ఒక రూరల్ ఎలక్ట్రిఫికేషన్ స్కీము శాంక్షన్ అయింది. పురిటిపెంట, గంగచాలుపెంట, కొత్త పగ్గం గ్రామాలలో రూరల్ ఎలక్ట్రిఫికేషన్ శాంక్షన్ అయినది. కాని అది ఏ స్థాయిలో వున్నదో తెలియటంలేదు. ఆ విషయంలో శ్రద్ధతీసుకొని తగురీతిగా చేస్తారని ఆశిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో 20 చ. మైళ్ళు వున్నాయని మంత్రిగారి ఉపన్యాసంలో వుంది. భారతదేశం స్థాయికి రానందుకు విచారంగావుంది. ముఖ్యంగా వెనకబడిన ప్రాంతాలలో రోడ్లు అవసరం అని గుర్తించి ఒక బృహత్తర పథకాన్ని తయారుచేసి దాని ప్రకారం వెనుకబడిన ప్రాంతాలలో రోడ్లను అభివృద్ధిచేయాలని కోరుతున్నాను. బి. పి పి. రోడ్డుపైన విజయనగరం తాలూకాలో ఒరిస్సా రాష్ట్రానికి, మధ్యప్రదేశ్ రాష్ట్రానికి పోయే ఒక ఇంటర్ ప్రొవిన్షియల్ రోడ్డు ఒకటి వుంది. బి. పి. పి. రోడుపై గజపతినగరంవద్ద చంపావతి నదిపై ఒక వంతెన కట్టాలని చాలాకాలం నుండి ప్రభుత్వాన్ని కోరుతున్నాము. దానిని ఇంతవరకూ చేపట్టనందువల్ల ఒరిస్సా, మధ్యప్రదేశ్ రాజ్యాలకు రహదారి సౌకర్యాలులేక ఇబ్బంది కలుగుతున్నది ఆ స్కీమును గవర్నమెంటు ఆఫ్ ఇండియా తీసికొన్నట్లు తెలుస్తున్నది. దానిని తొందరగా పూర్తిచేయించేటట్లు చూడాలని కోరుతున్నాను. కొండ ప్రజానీకానికి సంబంధించిన ఆంధ్ర గజపతినగరం ఇంటర్ డిస్ట్రిక్ట్ రోడ్డు శ్రీకాకుళం విశాఖపట్టణం జిల్లాలకు సంబంధించిన రోడ్డువుంది. అది 11 మైళ్ల రోడ్డు, ప్రతిరోజూ వేలాది ప్రజానీకం వస్తూవుంటారు. సమితికి ఆర్థికస్థోమత లేక దానిని బాగుచేయించలేక పోతున్నది. దీనిని హైవేసు వారు తీసుకొనేటట్లు ప్రభుత్వం శ్రద్ధతీసుకొని బాగుచేయించాలని కోరుతున్నాను.

ఇక, శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలకు సంబంధించి మాధ్యమిక ఉన్నత పాఠశాలలు 200 ల వరకూ వున్నాయి. వాటిలో 25 పర్సంటుకు బిల్డింగ్స్ లేవు. ఎండకు ఎండి, వానకు తడిసి విద్యార్థులు బాధపడుతున్నారు. అందుచేత అక్కడ తవవ

నిర్మాణానికి ప్రత్యేక పాధాన్యత ఇచ్చి విద్యార్థులు వుండటానికి సరైన సౌకర్యాలు కలుగచేయాలని కోరుతున్నాను. అందుకు జిల్లా పరిషత్తులకు ఎక్కువ గ్రాంట్సు ఇవ్వాలని కోరుతున్నాను. ఇవన్నీ ప్రభుత్వం తప్పక చేయాలని కోరుతూ సెలవు తీసికొంటున్నాను.

(శ్రీ కె. లక్ష్మీనరసింహారావు (జగత్యాల్) : అధ్యక్ష, ఈ డిమాండు పెద్ద డిమాండు. ప్రజల నిత్యజీవితానికి సంబంధించిన డిమాండు. దేశంలో బీదతనం పోవాలని, ఎగ్రికల్చర్ పరిస్థితి బాగుకావాలని, నీటి వనరులు, విద్యుచ్ఛక్తి సౌకర్యాలు, రోడ్లు మొదలైనవి అభివృద్ధి చేయవలసిన అవసరం వుందని వేరుగా చెప్పనవసరం లేదు. ఇటువంటి డిమాండులలో తక్కువడబ్బు చూపించారని ఎవరూ చెప్పరు. ఎక్కువ డబ్బునే చూపించారు. మన ఆర్థిక స్థోమతనుబట్టి, కాని ఇంతడబ్బు కేటాయిస్తున్నప్పటికీ మనం ఆశించిన ఫలితాలు రాలేదు అని అప్పుడప్పుడూ నిరాశ పడుతూ వుంటాము. ఉత్పత్తి పెంచటానికి ఇంతడబ్బు కేటాయించినా ఉత్పత్తి పెరగలేదని అనుకుంటున్నాము. అందుకు కారణం ఏమిటో ఆలోచించాలి. లంచగొండితనం పున్నదా? దుబారా జరుగుతున్నదా? ఎక్కడ లోటువున్నదో చూడాలి. సామాన్యంగా కొత్త కట్టడాలలో 25 పర్శంటు వేస్టే పెంటున్నది. కాంట్రాక్టర్లవల్ల కాని, కరప్షన్ వల్లకాని 50 పర్సెంటు వృధాగా పోతున్నదని అనుకొంటూవుంటాము. దీనిని ఎలా అరికట్టాలో ఆలోచించాలి. మొదట అంచనాలు ఎక్కువగావుండి రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో ఖర్చు జాస్తి అవుతున్నది. రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో ఎందుకు పెరుగుతున్నదో పరిశీలించాలి.

*[Mr. Speaker in the Chair]*

ఈ మైనర్ ఇరిగేషన్ ఉన్నది. అది ముఖ్యంగా చాల అవసరం. లాభం చేకూరేది. ప్రజలకు తొందరగా అందుబాటులోకి వచ్చేది. దానిలో మాత్రం మనం ఏదైతే చేస్తున్నామో మైనర్ ఇరిగేషన్ ఎక్కువ మెయిన్‌టినెన్సు అంతా మట్టి చల్లేదానికి ఏదైతే ఉన్నదో ఉపయోగపడుతున్నది. మా ప్రాంతంలో ఉన్నాయి చాల చెరువులు. 3 మాసములలోనే ఆ నీరు అంతా ఎండిపోతుంది. పైరు సరిగా పండే అవకాశం ఉండదు అటువంటివాటికి ఫీడరు చానల్సు ఏర్పాటుచేసి అక్కడ ఉన్న నీరు వృధాగాపోకుండా ఆ వాగులలో ఉన్ననీరుమ ఆ కుంటలలోకి, చెరువులలోకి తెచ్చేది ఎట్లా అని ఆలోచించవలసిన విషయం. కావి నేను అనుకుంటున్నాను. మన ఇంజనీర్లు దగ్గర ఇనిషియేటివ్ పోయింది. ఏదో మనం చెప్పినది మనం చూపించినది సర్వేచేసి ఎస్టిమేట్ చేసేదేకాని ఉన్న నీటిచుక్కమ వృధాపోకుండా ఎట్లా వాడుకొనేది అని

మనం తక్కువ ఆలోచిస్తున్నామని నాకు కనపడుతున్నది. అందుకొరకు ఆ విషయంగా ఆలోచించాలని నేను మనవి చేస్తున్నాను. ఆదేరీతిగా ఇంకొకటికూడ ఉన్నది. ఒక సమగ్రమైన పథకాన్ని కూడా ప్రాజెక్టు ఏరియాలో కొన్ని ప్రాజెక్టులు చేయబోతున్నాము, ప్రాజెక్టులు వస్తున్నాయి. ఆ ప్రాజెక్టు ప్రాంతాన్ని మళ్ళీకూడ ఎక్కువ డబ్బుతో వేరే మీడియమ్ ప్రాజెక్ట్సుమీద మైనర్ ప్రాజెక్టుమీద మనం డబ్బు ఆక్కడనే వ్యయపరిస్తే దానివల్ల లాభం ఎట్లా ఉంటుంది, ముందు జనరేషనుకు అనే విషయం ఆలోచించుకోవలసిన అవసరం ఉన్నదని మనవి చేస్తున్నాను. ఇప్పుడు మనం ఏ ఫలితాలై తే పొందాలని అనుకుంటున్నామో ఆ ఫలితాలు పొందకపోయిదానికి ఒక కారణంకూడ ఉన్నది. మూడవ పంచవర్ష ప్రణాళికలో మనకు రూ. 75 కోట్లు ఉంచే రూ. 50 కోట్లు ఒక నాగార్జునసాగర్ ప్రాజెక్టుకొరకే ఉంచే తక్కిన 25 కోట్లు మన మేజర్, మీడియమ్ ప్రాజెక్ట్సుకొరకు ఉంటున్నప్పుడు మనకు నిరాశఅయ్యేది వాస్తవమైన విషయం. 50 కోట్లు రు. నాగార్జునసాగర్ మనం అందరము అనుకున్నట్లు ఒక వైటీ ఎలిఫెంటుగా తయారైనది. 7 సంవత్సరములు అయినా, ఈ రూ. 70 కోట్లు ఖర్చు అయినప్పటికి మనకు దానివల్ల లాభం రాలేదు. ఇంకో రూ. 70 కోట్లు, ఇంకో 7 సంవత్సరములవరకు మన ఆర్థిక స్తోమతుబట్టి మనం ఖర్చు చేసుకోలేమని మన ప్రభుత్వంకూడ దానిని గమనించినది, కేంద్రప్రభుత్వాన్ని కోరింది. కాని కేంద్ర ప్రభుత్వం ఎప్పుడూ ఆలోచనలోనే ఉండి దాని విషయంలో ఏమీ నిర్ణయాన్ని తీసుకోకపోవడం చాల శోచనీయమైనటువంటి విషయం. ఇంత పెద్దపెద్ద ప్రాజెక్టులు 50 కోట్లకన్న ఎక్కువ అయ్యే ప్రాజెక్టులను కేంద్రప్రభుత్వమే నిర్వహించాలని ఒక పాలసీ డెసిషన్ తీసుకుంటేనే ఈ స్టేట్సు అన్నీ వాటి రంగాలలో ఆవి ముందుకు పోయే అవకాశం ఉంటుందేమో కాని మనం ఎంతడబ్బు వ్యయంచేస్తుంటే పాపము కష్టమైన విషయం. మా ప్రాంతానికి ముఖ్యంగా కరీంనగర్ జిల్లాకు అవసరమైనది ఇంత వరకు ఏ పెద్ద ప్రాజెక్టులేదు. పోచంపాడు ప్రాజెక్టును కరీంనగర్ జిల్లాకు ప్రపాదిస్తున్నారని మంత్రిగారు ఈ రోజు ప్రశ్నోత్తరాల సమయంలోకూడ చెప్పివప్పుడు దానికి క్లియరెన్సు వస్తుందని అందరము నిజముగా ఆనందించాము. మేము కృతజ్ఞులము వారికి. వారు దానిని సాధించగలరు, ఏదో కొంత సాధించగలిగారు, కాలవలకొరకు ఇంకా టెక్నికల్ అబ్జెక్షన్ ఉంచే అక్కడ ఆగిపోయింది. ఇంకా కొద్దికాలానికే వస్తుందని ఈరోజు చెప్పినా అది వచ్చితీరుతుందని మాకు సంతోషంగా ఉన్నది. ఒక 5.6 లక్షల ఎకరాలు దానితో సాగులోకి రాబోతున్నదని అంటే నిజంగా కరీంనగరు జిల్లా భాగ్యమేనని అనుకోవాలి. కాని దాని కేటాయింపుచూస్తే మాత్రం కొంత నిరాశాజనకంగా ఉన్నది. ఒక కోటి రూపాయలు కేటాయించివప్పుడు 40 కోట్ల ప్రాజెక్టుకు ఒకకోటి చొప్పున మొత్తం మనం 40 సంవత్సరాలకు ఎప్పటికో దానిని పూర్తి చేసు

కుంటే ఈ తరంవాళ్ళు దానిని చూడలేరేమోనని మాత్రం నిరాశాజనకంగా ఉన్నది. ఒక్కొక్కకోటి చేస్తే మళ్ళీ 30,40 సంవత్సరాలలో అది 60,100 కోట్లువరకు కూడ పోతుంది. అందుకొరకు దీని ఎలాట్‌మెంటు ఏదైతే ఉన్నదో, దానికి ఇచ్చేడబ్బు ఏదైతే ఉన్నదో దానిని ఎక్కువ చేయాలని మాత్రం నేను మనవి చేస్తున్నాను. ఏ రీతిగానైనా, ఎక్కడనైనా దానిని ప్రూనింగుచేసి పోచంపాడు ప్రాజెక్టు ఎంతవరకూ తెచ్చేది వాగ్దానం చేయబడ్డదో, చెప్పబడ్డదో, ప్రజలకు ఆశ కల్పించబడ్డదో, 5 సంవత్సరములలో నీరు మీకు అందేటట్లు చేస్తామని, ఎటువంటి ప్రయత్నం జరిగిందో మంత్రిగారు ఆ ప్రయత్నం తప్పకుండా చేస్తారని నేను వారితో మనవి చేస్తున్నాను. అదేరీతిగా కడం ప్రాజెక్టు ఉన్నది. కడం ప్రాజెక్టు 49 లో ప్రారంభింపబడ్డది. పిదప 58వ సంవత్సరం వచ్చేవరకు అది కొంత దెబ్బతిన్నది. మళ్ళీ అప్పటినుంచి దానికి కన్‌స్ట్రక్షన్, రిపేర్స్ అవస్నీ జరుగుతున్నవి. ఇప్పటికికూడ అది పూర్తికాలేదు. ఇంత జాప్యం మనం పనులు చేసుకొనేదానిలో జరిగితే దాని ఫలితాలకు నిజంగానే నిరాశవస్తుంది. అందుకొరకే ఇవస్నీలేకుండా చూడాలని నేను మనవి చేస్తున్నాను. ఈ మైనరు ఇరిగేషనుక్రింద 18 కోట్లు 3వ పంచవర్ష ప్రణాళికలో పెట్టారు. దానిలో ఈ సంవత్సరం 385 లక్షలు పెట్టి 65-66తో 611 లక్షలు ప్రొవైడ్ చేస్తామని అంటున్నారు. అది కొంత రియలిస్టిక్‌గా లేదని 611 లక్షల రూపాయలు ఒక సంవత్సరం, వచ్చే సంవత్సరం ఖర్చు అయేది కష్టమని నేను మనవి చేస్తున్నాను దానిలో ఆ లోపం కూడ ఉన్నది. మన డిపార్టుమెంటులలో ఎక్కువపని జరిగేది 6 మానములే. ఈ వర్షాకాలం కాని, ఈ ఏప్రిల్, మే నెలలో కాని పని ప్రారంభించక ఒక 6 నెలలలోనే రష్ అఫ్‌చేసి పనిఅంతా పూర్తిచేయాలి.ఎందుకు అంటే డబ్బు ఎక్కువ సమకూరుస్తున్నారు, మన మంత్రులు, మన ప్రభుత్వం. డబ్బును ఎట్లా వ్యయపరచాలి అనేది ఆలోచన చేస్తారేకాని దానిలో పొదుపు చేసుకొని మంచిగా చేసుకొని మంచిగా కన్‌స్ట్రక్షన్ ఉండేందుకు ఎప్పుడు ఎక్కువ దృష్టిపోకుండా 6 నెలలలో రష్ అఫ్ చేసేదానికి ఈ పని చెడిపోయేదానికి కారణం వస్తుందని నేను మనవి చేస్తున్నాను. అదేరీతిగా ఇన్‌వెస్టిగేషన్ డిపార్టుమెంటు ఏదైతే ఉన్నదో డిస్ట్రిక్ట్సులో ఆ ఇన్‌వెస్టిగేషన్ డిపార్టుమెంటు వరిగా పని చేయడంలేదని, ఆ ఇన్‌వెస్టిగేషన్ డిపార్టుమెంటు ఇంతవరకు మిత్రులు కొందరు మనవి చేసినట్లు అక్కడ ఆనకట్ట డివిజను అని, మైనరు ఇరిగేషను డివిజను అని ఎన్నో వేరువేరు అయిన డివిజనులుపెట్టి అది గందరగోళంగా ఉంటే ఎవరి దగ్గరకుపోతే వారు,వారిదగ్గరకుపోతే వీరు,ఎవరిదగ్గరనో దీనిలో పని తేలకుండా ఉంటే కాంక్షమ్మ రాకుండా ఉంటే ఏదీ పని ముందుకుపోకుండా ఉన్నదని మనవి చేస్తున్నాను దీనిని నక్రమంగా ఆలోచించి ఒకరే అధికారంక్రిందకు తెస్తే బాగుంటుందని నేను మనవి చేస్తున్నాను.

ఇక ఎలెక్ట్రిసిటీ విషయం ఉన్నది. ఎలెక్ట్రిసిటీ ఎంతైనా అవసరం. నేను ఇంతకు ముందే మనవిచేసినట్లుగా రూరల్ ఎలెక్ట్రిసిటీ ముఖ్యంగా ఎగ్రికల్చరుకు కొందరకు ఏదైతే మరో 4,5 సంవత్సరాలలో ఎక్కడైతే ప్రాజెక్టు ఏరియా కాబోతున్నదో ప్రాజెక్టులో సీటితో సాగుకాబోతున్నదో అక్కడ ప్రిఫరెన్సు ఇచ్చేబదులు ఎక్కడనైతే ప్రాజెక్టు వచ్చే వీలులేదో ఇటువంటి ప్రాంతాలకు ఇవ్వాలని ఇంకో క్రైటీరియా ఉండాలని, దీనికి ఏరీతిగా అయితే మనము ఏది మొదలు తీసుకోవాలనేది ఒక సమగ్రమైన పథకము ఉండాలి. ఎవరు ప్రయత్నం చేసుకుంటే వారికి చెందుతుంది, కాంక్షన్ వారు పొందగలుగుతారు అనేదిలేకుండా ఇది మనం వాళ్ళకు గిఫ్ట్‌గాకాని ఒక పవర్‌గాకాని ఇస్తున్నామనేది కాకుండా వాళ్ళకు రైట్‌గా ఇది దొరుకుతున్నది, అందువల్ల వాళ్ళు అలజడి చెందవలసిన అవసరంలేదని వారికి తెలుపబడాలి. 3వ పంచవర్ష ప్రణాళిక ఇంతవరకు మొదటి 2 సంవత్సరాలలో 1077 గ్రామాలు ఎలెక్ట్రిఫై అయినాయని ఒక రిపోర్టు ఉన్నది. దానిలో మంత్రిగారు ఏదైతే డిమాండు రిపోర్టు ఉన్నదో దానిలో 844 ఒక సంవత్సరం అయినదని 233 ఇంకో సంవత్సరం అయినదని తెలుపబడ్డాయి అయితే ఆర్థిక మంత్రిగారు వారి బడ్జెటు ప్రసంగంలో 844 ఆంధ్రప్రాంతంలో, 2 తెలంగాణా ప్రాంతంలో ఈ రీతిగా 1077 అయినాయని తెలుపబడినది. నేను ఆకుంటాను అదే నిజమైన పరిస్థితి కావచ్చు. అందువల్ల 233 తెలంగాణాకు, 844 ఆంధ్రప్రాంతానికి 1,2 సంవత్సరాలలో ఏదైతే ఇవ్వబడినదో అది అంత న్యాయముగాలేదు తెలంగాణా ప్రాంతాన్ని సరైన చూపు చూడలేదని ఇది ఇక్కడ ఈ ఫిగర్సులో బడుతున్నదని, తెలంగాణా ప్రాంతం వెనుకబడ్డ ప్రాంతం కనుక ఇక్కడ ఎలక్ట్రిఫై ఎక్కువ ఇవ్వాలనీ ఈ ఇచ్చేదానికొరకు ఇప్పుడు ఏదైతే రామగుండం సెకండు ఉన్నదో మరి కొత్తగూడెం ఫస్ట్ సెకండు స్టేజెస్‌కొరకు కూడ ఎప్పటినుంచో ఏ ప్లాను వేయబడ్డదో ఆ ప్లానులన్నీ శీఘ్రంగా పూర్తిఅయి ఈ పవర్ ఏదైతే షార్టేజి ఉన్నదో ఆ పవర్ షార్టేజ్ తొలగించడానికి సమర్థవంతులైన మంత్రిగారు పూర్తిగా ప్రయత్నించాలని, అందుకు అవకాశమున్నదని నేను వారితో మనవి చేస్తున్నాము ఈ ఎలక్ట్రిసిటీ డిమాండ్సు విషయంలో మన టార్గెట్ లక్ష్యాలను సాధించడానికి ఉన్న ఇబ్బందులు ఏవైతే ఎదుర్కొవలసివస్తున్నదో ఆ ఇబ్బందులనుకూడ లేకుండా చేయబడుతుందని నేను మనవి చేసుకుంటున్నాను.

ఇక రోడ్సు అండ్ బిల్డింగ్సు విషయం ఉన్నది. రోడ్సులో ఆల్ ఇండియా ఏవరేజ్‌కంటె కూడ తక్కువగా ఉన్నదనేది వారి ప్రసంగంలోనే తెలుపబడింది అటువంటప్పుడు ఒరిజనల్ వర్కుస్ మనం ఎక్కువ చేసుకొని ఈ రోడ్సుకు మనం మైన్స్ వెచ్చుకొరకు ప్రొవైడ్‌చేసే డబ్బును మనం డైవర్టుచేసి ఈ ఒరిజనల్ రోడ్సు మీ

ఎక్కువ చేసుకుంటే మనం ఆల్ ఇండియా ఏవరేజ్‌కంటె కూడ ముందుకుపోయే అవకాశం ఉన్నది. అందువల్ల ఈ రోడ్ సౌకర్యాలుకూడ ఎక్కువ కలిగించేదానికి కొన్ని పథకాలు వేయబడతాయని నేను ఆశిస్తున్నాను. ఈ హైదరాబాద్, కరీంనగరు రోడ్డు చాల ఇంపార్టెంటు రోడ్. దానిపైన ఒక నుస్తులాపురం వాగు ఉన్నది. దానిపైన రోడ్ బ్రిడ్జిలేదు. అక్కడ వర్షాకాలం కొన్నికొన్ని రోజులు ఆగవలసివస్తున్నది. ఈ ప్రక్కవాళ్ళు ఈ ప్రక్క., ఆ ప్రక్కవాళ్ళు ఆ ప్రక్క అందువల్ల రోడ్‌బ్రిడ్జి తీసుకోబడాలని నేను మనవి చేసుకుంటున్నాను. అదేరీతిగా నిజామాబాద్-కరీంనగరు రోడ్ మీద ఉన్నది మోర్తాడ అని. అది తెలంగాణా రీజినల్ కమిటీనుండి కూడ ప్రొపోజల్ ఉన్నది. అది తీసుకోబడి తొందరగా నిర్వహింపబడాలని కూడ నేను మనవి చేస్తున్నాను. బిల్డింగ్సు విషయం ఉన్నది బిల్డింగ్సులేని స్కూల్సు ఉన్నాయి. మా జగత్యాల మునిసిపాలిటీలో పది పై ప్రిమరీ స్కూల్సు ఉన్నా ఒక్కదానికిని బిల్డింగులేదు. గరల్సు హైస్కూలు ఉన్నది. ఒక బిల్డింగ్ కూడలేదు. దానికొరకు ఏమీ కేటాయించబడలేదు. కాని మినిష్టర్సువారి బిల్డింగ్సుకొరకు సెక్రటరీస్, డిప్యూటీ సెక్రటరీస్ వారందరు బిల్డింగ్సుకొరకు కొంతడబ్బు కేటాయించబడ్డది. నేను చూచినప్పుడు ఇంతకు మొదలు మన ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు ఒకచోట చెప్పినట్లు ఇటికమీద సున్నము మీద డబ్బు వ్యయపరచేదానికి ఈ ప్రభుత్వం సిద్ధంగాలేదని చెప్పినప్పుడు మళ్ళా వాటికొరకేమో పెట్టి ఈ స్కూల్సుకొరకు పిల్లలకొరకు మనం దానిలో కేటాయించకపోయేదానిలో బాగుగా ఉండదని దానిని సద్భావంతో ఆలోచించాలనే నేను మనవి చేస్తున్నాను. అదేరీతిగా రోడ్సుకొరకు కూడ మునిసిపాలిటీస్‌కు గ్రాంట్సు ఇవ్వాలని. మునిసిపాలిటీస్‌కు గ్రాంట్సు ఇవ్వకపోతే మనం ఈ వాళ్ళ జిల్లాపరిషత్తులకు పంచాయతీలకు, పంచాయతీ సమితులకు గ్రాంట్సు ఇస్తున్నట్లు మునిసిపాలిటీలకు ఇవ్వవందువల్ల, మునిసిపల్ రోడ్సు. మునిసిపాలిటీలో ఉండే స్కూలు బిల్డింగ్సు ఇవన్నీ నెగ్లెక్టు చేయబడుతున్నవి. కమక వాటికి గ్రాంట్సు పరిగా సమకూర్చాలనేది కూడ నేమ ఈ సందర్భంలో మనవిచేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞత తెలుపుకుంటున్నాము.

(శ్రీ ఎం. రామగోపాలరెడ్డి : అధ్యక్ష, మన ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగారు మారినారు. మహారాష్ట్రలో ముఖ్యమంత్రిగారు మారినారు. అయితే కృష్ణ నీరు విషయంలో మళ్ళీ తగాయిదాలు తలఎత్తుతున్నాయి. మొన్ననే మహారాష్ట్ర ముఖ్యమంత్రిగారు Chief Minister గారు పండిత నెహ్రూగారికి ఒక మెమొరాండం ఇచ్చి దాంట్లో ఇదివరకు చేసుకొన్న నిర్ణయాలను తిరగదోడడానికి ప్రయత్నం చేస్తున్నట్లు వార్తలు ఇదివరకు ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చినది. 800 T. M. C., మైసూరు రాష్ట్రానికి ఇచ్చినది 600 T. M. C., మహారాష్ట్రకు ఇచ్చినది 400 T. M. C.,

సరియైన పంపకం కాదని వారి వాదన. కృష్ణ నీళ్ళను ఆరేబియా సముద్రమున
మరలించి దానితో విద్యుచ్ఛక్తి చేసుకొందామని వారి ఉద్దేశము. వారికి విద్యుచ్ఛ
తప్పకకావాలి. మహారాష్ట్రి కన వాట నీళ్ళను అనగా 400 T. M. C. కూడా మ
శ్రీశైలం ప్రాజెక్టుకు తరలించి Electricity ఉత్పత్తిచేసి తమవాటాను పొందా
వారికి ఈ విషయం భారత ప్రభుత్వం నచ్చచెప్పాలి. వారి రెండోవాదన ఏమిటంటే
మహారాష్ట్రిలో 5 percent area కు మాత్రం నీరు లభ్యమవుతుంది. ఆంధ్ర
ప్రాంతములో 27 percent area కు నీళ్ళు లభిస్తుందని వారి వాదన. కాని ఇ
ముందు కూడా వారికి 20 percent కంటె ఎక్కువ భూమికి నీరు లభించింద
ఆంధ్రలో 48 per cent of the area will be irrigated అని ఈ విధం
కొన్ని figers పండిట్ నెహ్రూ ముందర పెట్టినారు. ఈ వాదన చిన్నపిల్లల
బడిపిల్లల వాదనవలె కనపడుతుంది. నదులయొక్క నీరు upper area లో లభ్య
కావని వారు తెలుసుకోవాలి. ఇప్పుడు క్రిష్ణా, గుంటూరుకు క్రిష్ణ నీరు ఎక్కు
లభ్యం అవుతున్నది. కాని, మహబూబునగర్ క్రిష్ణా వొడ్డునే ఉన్నప్పటికి, మన
బూబ్‌నగర్‌కు క్రిష్ణ నీరు ఎందుకు దొరకడంలేదు శాసనసభ్యులుగాని మరెవరై
గాని మహబూబ్‌నగర్‌కు క్రిష్ణ గుంటూరు మాదిరిగా నీరు సప్లయి చేయమ
ప్రశ్నిస్తే ఎంత హాస్యాస్పదంగా ఉంటుందో, వారి విధానం కూడా అంత హాస్
స్పదంగా ఉన్నది. మహారాష్ట్రిలో కార్మికులకు నూరుకోట్ల రూపాయలు జీతా
లభ్యమవుతున్నాయి. ఆంధ్రిపద్రిదేశ్‌లోకూడా ఆ విధంగా లభ్యం కావడంలేదు
ఆంధ్రిపద్రిదేశ్‌లో per capita income, Bombay per capita incom
కంటె నూరు రూపాయలు తక్కువగా ఉన్నది కమక ఈ విషయాలన్నీ చూచుకొ
మొత్తం దేశశ్రేయస్సు దృష్ట్యా ఎక్కడ సునాయాసంగా నీరు వాడుకోగలుగుతామో
అది చూడాలి. ఈ దృష్టితో చూచినట్లయితే మహారాష్ట్రికు ఒకవెయ్యి రూపాయల
ఖర్చుతో ఒక ఎకరాకు నీరు లభ్యమవుతుంది. అదే విధంగా మైసూరులో ఒక ఎ
రాకు 700 రూపాయలు ఖర్చవుతుంది. కాని ఆంధ్రిపద్రిదేశ్‌లో 300 రూపాయల
ఖర్చుతో ఒక ఎకరాకు నీరు లభిస్తుంది. మన వాదన సమర్థనీయ మైనదని మ
ప్రభుత్వము గట్టిగా నచ్చచెప్పాలి. రెండవ విషయము, పెద్ద Projects
Central Government తీసుకోవాలి. ఆంధ్రిపద్రిదేశ్ ఆహార ధాన్యం వ్యయ
సమృద్ధి ఎన్నడో పాదించింది. మన ఆవసరాలకు మించిన పంట పండిస్తున్నాము
ఇంక ఎక్కువ పండించవలసిన అవసరంలేదు. ఆహారోత్పత్తి అధికం చేయాల
లక్ష్యం ఉన్నది. మహారాష్ట్రి, కేరళవాళ్ళకు, మద్రాసుకు తగినంత పంటలు లేవు
వారికొరత తీర్చడానికి ఆహారధాన్యాలు అవసరముగాని మనకు అక్కరలేదు. కమ
అది భారత ప్రభుత్వం గుర్తించాలి. దాదాపు 20 లక్షల టన్నుల ధాన్యం వాగార్లు

సాగర్‌వల్ల ఉత్పత్తి అవుతుందని అంచనా వేసుకొన్నాము. ఉన్నధాన్యం 400 రు. లు చొప్పున, 80 కోట్లు రూపాయల ధాన్యం మనము నాగార్జునసాగర్ కిందఉత్పత్తి చేయబోతున్నాము. 80 కోట్ల రూపాయలు విలువగల ధాన్యం దిగుమతి చేయవచ్చు అందువల్ల నాగార్జున సాగరును భారత ప్రభుత్వము చేపట్టాలి. అందువల్ల, ఇంతవరకు 60, 70 కోట్లు రూపాయలు వ్యయపరచినాము. అది స్తంభించిపోయిన పెట్టుబడి అయింది. ఈ dead capital యొక్క ఫలప్రదం కావాలంటె, దీనివల్ల వెంటనే ఫలితము పొందాలంటె, ఇది తొందరగా పూర్తి కావలసియుంటుంది అందుకోసం దీనివిషయమై భారత ప్రభుత్వానికి మనము నచ్చచెప్పాలి. ఇక Electricity విషయంలో ఇప్పుడు భారత ప్రభుత్వము నిర్ణయం తీసుకున్నదో మన ప్రభుత్వము నిర్ణయం తీసుకుందో దానిప్రకారం మూడవ పంచవర్ష ప్రణాళిక అంతానికి 5 వేలుకంటె ఎక్కువ జనాభా ఉన్న ప్రతి గ్రామానికి electricity supply కావలసి యుంటుంది. అదే ప్రకారంగా నాల్గవ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేవరకు 500 జనాభాకంటె ఎక్కువ ఉన్న ప్రతి గ్రామానికి electricity supply కావలెనని ఒక లక్ష్యం పెట్టుకున్నారు, జనాభా ప్రాతిపదిక మీద కాకుండా irrigation కోసం, వ్యవసాయానికి వినియోగించే దానివిషయం ప్రాముఖ్యం ఇవ్వవలసి వుంటుంది. మనదేశంలో, 31 లక్షల ఎకరాలు భూమి కాలవల ద్వారా సేద్యం అవుతున్నది. 29 లక్షల ఎకరాలు చెరువులద్వారా సేద్యం అవుతున్నది. 7 లక్షల ఎకరాలు lift irrigation ద్వారా సేద్యం అవుతున్నది. ఈ 7 లక్షల ఎకరాల సేద్యం బావులద్వారా lift irrigation ద్వారా అవుతుందో, అందులో ఉత్పత్తి చేయడానికి ఎకరాకు రు. 200 వ్యయం అవుతున్నది. చెరువులద్వారా లేక కాలువలద్వారా ఎకరాకు 30 రూపాయలు, 15 రూపాయల ఖర్చు ప్రకారం వస్తున్నది. ఇంత పెద్ద వ్యత్యాసాన్ని తొలగించటానికి ప్రభుత్వం ఏమైన రిబేటు ఇస్తారా అని ప్రశ్నిస్తున్నాను. లేదా వ్యయం తగ్గించాలి. democratic socialism అంటున్నాము. సమాన కష్టానికి సమాన ఫలితం దొరకాలి. కాని ఇప్పుడు ఒకరు ఎకరాకు 200 రూపాయలు ఖర్చుపెట్టి సేద్యం చేస్తే ఎంతపంట లభ్యమవుతుందో ఇంకొకరు ఎకరాకు 30 రూపాయలు ఖర్చుపెట్టి సేద్యంచేసి అంతే పంటపండిస్తున్నారు. ఎక్కడఉన్నది ఈ socialism అని ప్రజలు అమకంటున్నారు. వీరికేమైనా rebate ఇస్తున్నారాఅని మరొకసారి అడుగుతున్నాను. చేనేత పరిశ్రమకు, rebate ఇస్తున్నాము. ఎందుకంటె అవిమిల్లులతో పోటీ చేయలేవని అదేవిధంగా తగు ఏర్పాట్లు చేయాలని మనవి. లేదా 7 లక్షల ఎకరాలకు తొందరగా electricity supply చేయండి. కొన్ని cities లో blackout చేసినా పరవాలేదు. యుద్ధకాలంలో black out చేసివాము. ఇప్పుడు దేశంలో అత్యవసర పరిస్థితి ఉంది. ఉత్పత్తి అధికం చేయాలి. రు. 145 కోట్ల ధాన్యం ప్రతిసంవత్సరం దిగుమతి

చేస్తున్నాము. ఇది సిగ్గుచేటు పరిస్థితి. అందువల్ల ఈ 7 లక్షల ఎకరాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నాను, విద్యుచ్ఛక్తి కావాలి అని application పెట్టుకొని officer చుట్టూ తిరిగేవారి సంఖ్య చాలా ఉన్నది, కనుక ఒక scheme తయారుచేసి, ఏ గ్రామాలకు ఎప్పుడెప్పుడు విద్యుచ్ఛక్తి ఇవ్వదలచుకొన్నారో సూచించాలి.

గ్రామాలలో ఒక్కొక్క బావికి ఇప్పుడు 50,60 రూపాయలు వసూలుచేస్తున్నారు. ఆ పెద్ద మొత్తాలు ఎటు పోతున్నాయో తెలియదు. ఆఫీసర్లకు ఇస్తున్నారని కొందరు అంటున్నారు. నేను ఆ మాట నమ్మను. ఒక్కొక్క బావికి 50 రూపాయలచొప్పున వసూలు చేస్తే ప్రతి గ్రామంలో వసూలు కనీసం 3,4 వేలు అవుతుంది. మొత్తం గ్రామాలలో వసూలు చేసిన డబ్బు లక్షలలో చేరుకుంటుంది. ఈపద్ధతిని తుదిముట్టించవలసిన అవసరం ఉన్నది. ఇప్పుడు మనం Vigilence Committee అని పెట్టినాము ఇదంతా అనవరమైన విషయము. ఎందుకంటే చేపలు పీళ్ల క్రాగగా మనం చూడలేదు. అందుచేత అధికోత్పత్తి సాధించాలంటె, సేద్యయోగ్యమైన భూములకు విద్యుచ్ఛక్తిని త్వరగా అందచేయాలి. గిరాకి నగదు పండించే స్థలాలకు విద్యుచ్ఛక్తి అందచేయాలి. ఇక నా Constituency విషయం చెప్పదలచుకొన్నాను. రెండు Constituencies లో ప ల, ఒ క Constituency లో పీరు ఉ న్న ది, electricity ఉన్నది. Roads ఉన్నాయి కాని, విజాంపాగర్‌లో ఏడైతె పీరు ఉన్నదో, దాంట్లో 30 percent నీరు వెళ్ళి గోదావరిలో కలుస్తున్నది మరి దానిని division చేసే అవసరమే లేదు కాలువలు చాల హీనస్థితిలో ఉన్నాయి. ఈ విషయమునుగురించి 2 సంవత్సరాలనుంచి మంత్రిగారికి చెప్పుచున్నాము, వచ్చి చూస్తే కొంత అభివృద్ధి అవుతుందని ఇప్పటివరకు వారికి అటువంటి అవకాశము దొరకలేదు కనీసం వచ్చే 2 సంవత్సరాలలోనైనా వారు విజాంపాగర్ కాలవలను చూస్తే కొంత మేలుజరిగే అవకాశం ఉన్నది. ఇప్పుడు విజాంపాగర్ క్రింద 1 లక్ష, 70 వేలు ఎకరాలు సేద్యం అవుతున్నది. 30 percent నీరును గోదావరిలో కలువనీయక పోతే 2 లక్షల 50 వేల ఎకరాలకు నీరు సప్లయ్ చేయవచ్చు. మట్టి కాంక్రీట్ డాంబర్ ఈ మూడు వస్తువులు local గా లభ్యం అయ్యేవే. వాటిని వాడక రోడ్లు చాల హీన స్థితిలో ఉండి కార్లు, లారీలు చెడి విదేశీమారక ద్రవ్యాన్ని వృధా చేస్తున్నాము. ఇంకా ఎక్కువ రోడ్డు ఇదివరకు ఉన్న రోడ్డుయొక్క maintenance పంగతి వేరు. ఎంతవరకు అయితే మనము ఆ రోడ్డు సరిగా maintain చేయమో అంతవరకు వాటిమీద నడచే cars మొదలైనవి అన్నీ తొందర తొందరగా పాడైపోతాయి. మంత్రులు పెద్దపెద్ద cars లో పోతూ ఉంటారనుకోండి, రోడ్డు సరిగా లేనందువ కార్లకు హెవీ రిపేర్లు అవుతున్నవి. ఇప్పుడున్న రోడ్డు సక్రమంగా maintain

చేయాలని మనవి చేస్తున్నాను. నాకు రెండు కాన్‌స్టిట్యుయన్సీస్ ఉన్నవి. అక్కడ రోడ్సులేవు, Electricity లేదు, ఇరిగేషన్ ప్రాజెక్టు లేవు. చిన్నది ఒకటి ఉన్నది. అక్కడ ఏమీ సదుపాయాలు కలుగలేదు. బండలవాగు ప్రాజెక్టు ఉన్నది. అక్కడ డ్రైనేజి తీయించాలి; తీయించకపోతే విపరీతమైన పరిస్థితులు ఏర్పడతాయి. అక్కడ ఎన్నో బకాయిలు ఉన్నవి.

మిస్టర్ స్పీకర్ : సెకండ్ కాన్‌స్టిట్యుయన్సీకి వేరే మెంబరు ఉన్నారుకదా, వారు చెబుతారు.

శ్రీ యం. రాంగోపాలరెడ్డి : జనరల్‌గా చెబుతున్నాను. పూర్తి కాన్‌స్టిట్యుయన్సీలో ఒక రోడ్డుకూడ లేదు. రీజియనల్ కమిటీ ఫండ్సునుంచి ఒక రోడ్డు శాంక్షన్ చేశారు. అది వస్తే పెద్దపల్లి జగత్యాల్ నడుమ సరాసరి రహదారి ఏర్పడుతుంది. రామగుండం పోయేమార్గం ఏర్పడుతుంది. ఇంకా బ్రిడ్జెస్ కన్‌స్ట్రక్టచేయాలి. అప్పుడు ఆ రెండు ఛేయిన్సు మధ్య సరాసరి రహదారి ఏర్పడుతుంది. 30,40 మైళ్ళు తిరిగిపోవలసిన బాధ తప్పుతుందని మనవిచేస్తున్నాను.

ఎలక్ట్రిసిటీ విషయంలో మళ్ళీ మనవిచేసేది కొన్ని కాన్‌స్టిట్యుయన్సీస్‌లో—కరీంనగర్‌లో—తరువాత నా నియోజకవర్గంలోకూడ, ఒక్క గ్రామానికీ, ఎలక్ట్రిసిటీ లేదు. దానికి అనేక కారణాలు చెప్పవచ్చును. పూర్వం అది జాగీరు గ్రామాలు అనవచ్చు. లేక అక్కడ ఇంతకుముందు రెండుమూడు పార్లనుంచి అపోజిషన్ వారే వస్తున్నారని ఏమైనా సీతకన్ను వేశారా? మిగతా కాన్‌స్టిట్యుయన్సీస్‌లో ఎన్ని గ్రామాలు ఎలెక్ట్రిఫై అయిఉన్నవో ఇక్కడకూడ అన్ని గ్రామాలకు విద్యుచ్ఛక్తి ఇవ్వాలి. అక్కడ cash crops ఉన్నవి. పొగాకు, మిర్చి, ఉత్పత్తి అయ్యే ప్రదేశం. అక్కడ విద్యుచ్ఛక్తి సప్లై చేస్తే ఎక్కువ పంటలు పండి దేశానికి సౌభాగ్యం చేకూరుతుంది అని తమద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ పి హెచ్. గంగిశెట్టి (అల్లవరం) : అధ్యక్ష, గౌ॥ పబ్లిక్‌వర్క్సు శాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ పెద్ద డిమాండ్సును బలపరుస్తూ ఈ సందర్భంలో మా అమలాపురం తాలూకా గురించి కొన్ని విషయాలు చెబుతాను. అమలాపురం తాలూకాలో మాది అల్లవరం రిజర్వుడ్ నియోజకవర్గం; ఆ తాలూకాలోని మిగతా రెండుమ్మా జనరల్ నియోజకవర్గాలు.. అల్లవరం నియోజకవర్గం బహు పల్లపు ప్రదేశం; వంటలు పండని ప్రాంతం. అందులో వంశయంలేదు. నా నియోజకవర్గంలో 38 గ్రామాలు ఉండటం, అవి బంగాళాఖాతం ప్రక్కనే ఉండటం ప్రభుత్వానికి మంత్రిగారికి అందరికీ తెలుసు. అవి పల్లపుగ్రామాలు అవడంవల్ల ఆ పైనుంచి

మురుగుకాలవలు ఈ గ్రామాల పైనుంచే బంగాళాఖాతంలోకి దిగడం జరిగింది. ఆపై రెండు నియోజకవర్గాలలో నుంచి వర్షాకాలంలో నీరు ఈ నియోజకవర్గంలోకి రావడం ఈ గ్రామాలు మునిగిపోవడం జరుగుతోంది. ఎక్కువ వర్షం పడినప్పుడు మునిగిపోవడం, తరువాత అనావృష్టి వచ్చినప్పుడు ఈ 38, చివరి గ్రామాలు కావడంవల్ల ఎండిపోవడం జరుగుతోంది. రెండవ పంటకు నీరు ఇచ్చేటప్పుడు ఆయకట్టు, అల్లవరం నియోజకవర్గంలో సముద్రం ప్రక్కన గ్రామాలనుంచి ప్రారంభిస్తూ ఇవ్వడం జరుగుతూ ఉండేది. కాని ఈ సంవత్సరం గౌ॥ మంత్రుల అనుగ్రహం తక్కువగా ఉన్నదో ఏమిటో, కొంచెం అన్యాయం జరిగింది. సముద్రం ప్రక్కన ఉన్న సామంతకూరు గ్రామం అక్కడ కొంతభాగం ఉన్నది. మొట్టమొదట అక్కడ కవీసం రెండవ పంటకు శాంక్షన్ చేయాలని అధికారులుకూడ చెప్పడం జరిగింది. కాని శాంక్షన్ ఆర్డర్సు రాకపోవడం సంభవించింది. ఈ శాంక్షన్ ఆర్డర్సు వచ్చేటప్పటికి లేటు అవుతుందని, శాంక్షన్ ఆర్డర్సు వస్తాయనుకొని రైతులు సాగుచేయడం సంభవించింది. మంత్రిగారు ఈ పోర్టుఫోలియో తీసుకున్నప్పటినుంచి రైతులోకానికి భగీరథుడు దొరికినట్లున్నారు. ఇక గోదావరిలో నీరు లోటు ఉండదని చెప్పుకొంటున్నారు. ఆర్డర్సు లేకుండ కొద్దోగొప్పో సాగు చేసుకొన్నప్పటికి, రెండవతూరి కూడ వారు ఇదే పోర్టుపోలియోకి మంత్రిగా వచ్చిన శుభ సమయంలో అటువంటి వారికి పెనాల్టీస్ వగైరా లేకుండా జనరల్ ఆర్డరు ఇప్పించమని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మా నియోజకవర్గములో కాలవల నదుపాయాల గురించి మంత్రిగారు అమలాపురం వచ్చినప్పుడు చెప్పడం జరిగింది. ఇందుపల్లి కాలవ స్కీము 4½ లక్షలతో తయారు అయ్యేది, తప్పనిసరిగా పూర్తి చేస్తామని మంత్రిగారు హామీ యివ్వడం జరిగింది అది తొందరలో పూర్తి చేయించాలని మనవి చేస్తున్నాము దానివల్ల 2800 ఎకరాల భూమి సాగులోకి వస్తుంది. అదే నియోజకవర్గములో రెండు లక్షలు కట్టితే దాదాపు 3 వేల ఎకరాల భూమి సాగులోకి రావడానికి, వానికా యాత్రలకు అమకూలంగా ఉండేందుకు, ఒక స్కీము ఉన్నది. గోపుచిలంకలో ఏటిలాకు కట్టి గోదావరిలోకి పడవలు దిగిపోయేటట్లు చేస్తే, ఇందుపల్లిలాకు కట్టితే రాకపోకలకు, తక్కువ రేటుతో ఎక్కువ సామానులు విర్ణీత స్థలాలకు తీసుకుపోయే అవకాశం ఏర్పడుతుంది. అధికోత్పత్తికి కొన్ని వేల ఎకరాలు సాగులోకి రావడానికి ఈ స్కీము తోడ్పడుతుందని మంత్రిగారికి చూపించాము. 50 శాతం రైతులనుండి కంట్రిబ్యూషన్ వస్తే చేయడానికి వీలుంటుందని వారు చెప్పారు. కాని అక్కడివారు పేదరైతులని చెప్పుకున్నారు. అది మంత్రిగారి ఆలోచనలో ఉన్నదని అనుకుంటాము. దానిని త్వరలో తీసుకొనవలెనని మనవి చేస్తున్నాము.

రహదార్ల విషయంలో మా 88 గ్రామాలకు ఒక్క రోడ్డుకూడ లేకుండ సంబంధం లేని పరిస్థితిలో ఉన్నాయి. పంచాయతీరాజ్ డిమాండ్సు విషయంలో చెబుతూ మాకు కొన్ని బ్రిడ్జెస్ కట్టాలని, రోడ్లు కావాలని మనవి చేశాను. హైవేసువారు ఈ రోడ్లు తీసుకొని కసీసం మైన్ రోడ్సు పూర్తి చేసి ఆ 88 గ్రామాలకు కనెక్షన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అక్కడ 6 వంతెనలు కట్టితే తప్ప కనెక్షన్‌కు అవకాశం ఉండదు. ఆ పని వెంటనే తీసుకొని అక్కడి ప్రజలకు సదుపాయం కలుగజేస్తారని మనవి చేస్తున్నాను. మురుగుకాలవల మూలకంగా అనేక ఇబ్బందులు జరగటం, మొగలో మేట పడిపోయి నీరు దిగకుండా ఉండటం, ఏటా పంటలు పండకుండా దెబ్బ తినటం జరుగుతున్నది. మా ఏరియాలో ఉన్న మురుగు కాలవలను వెంటనే త్రవ్వటానికి ఏర్పాటుచేస్తే, తక్కువ వ్యయంతో ఎక్కువ లాభం కలిగించేటటువంటి యీ చిన్న పనులు చేయిస్తే అధికాహారోత్పత్తి సాధించగలమనికూడ యీ ప్రభుత్వానికి మేము హామీ ఇస్తున్నాము. మా ప్రాంతంలో ఐదు గ్రామాలలో కాలవ సదుపాయాలు లేనటువంటి చోట్ల-కొండేపల్లి తొండవరం మొదలైన గ్రామాదులలో-మోటలు కట్టి కూరగాయల పెంపకం జరుగుచున్నది. దానికొరకు ఎలక్ట్రిసిటీ ఆ గ్రామాలలో ఇస్తే ఎక్కువగా కూరగాయలు పంటలు పండించటానికి వీలున్నది. కూరగాయలు పండించటానికి తగిన ప్రాంతం మా ఏరియాలో ఉన్నది. మొన్న మాజీ ముఖ్యమంత్రి సంజీవ రెడ్డిగారు అధ్యక్షులుగాను, ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రారంభకులుగాను ఉండి అమలాపురంలో గరల్స్ హైస్కూలును ఓపెన్ చేయటం జరిగింది. ఆ స్కూలుకు బిల్డింగ్స్ లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. అమలాపురం గరల్స్ హైస్కూలుకు బిల్డింగ్ అవసరమని మనవి చేస్తున్నాను. మా ఏరియాలో గ్రామాల కనెక్షన్‌కు 6 బ్రిడ్జిలు పూర్తి చేసి మాకు ఇస్తే నా నియోజకవర్గానికి సదుపాయం చేసినట్లు అవుతుంది మురుగు కాలవ—ఇందుపల్లి కాల్వ స్కీము తీసుకోవాలని కోరుతున్నాను. నా నియోజక వర్గంలో మురుగుకాలువలు మరమ్మతుచేసి వీటివసరులు ఏర్పాటుచేసే అధికాహారోత్పత్తి సాధించగలమని హామీ ఇస్తూ ముగిస్తున్నాను.

డా॥ బి. వి. ఎల్. నారాయణ (ఒంగోలు) : అధ్యక్ష, మైనర్ ఇరిగేషన్ స్కీమ్సు ప్రాముఖ్యత ప్రాధాన్యత గమనించి వాటిమీద దృష్టి కేంద్రీకరిస్తున్నందుకు గాను మినిస్టర్‌గారిని అభినందిస్తున్నాను. నందికొండ ప్రాజెక్టు ఒక వైట్ ఎలిఫెంట్ అయిపోయిందని, దానిలో మనం ఎక్కువ డబ్బు వినియోగించటంవల్ల యీ మైనర్ ఇరిగేషన్ వర్క్సు ముందుకు పోవటంలేదనేది అందరికి తెలిసినదే. మన రాష్ట్రప్రభుత్వం రెండు ఆల్టర్‌నేటివ్స్ కేంద్రప్రభుత్వం ముందర వుంచవలసి ఉంది. నందికొండ ప్రాజెక్టును కేంద్రప్రభుత్వంవారు తీసుకొన్నా సరే, లేక సెంట్రల్

గవర్న్మెంట్ వారు చెప్పినట్లుగా మనం ప్రొహిబిషన్ పెట్టుకొన్నాము కాబట్టి, దాని వల్ల మనకు రావలసిన ఎంతో డబ్బు రాకుండా పోతోందికాబట్టి, ఇటువంటి పెద్ద ప్రాజెక్టులు కట్టుకోటానికి ప్రొహిబిషన్ తీసివేయటానికి కేంద్రప్రభుత్వంవారు ఒప్పుకొన్నా సరే, ఈ రెండింటిలో ఏదో ఒకటి ఒప్పుకొనవలసిందిగా మన రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి ఒక ఆల్టిమేటమ్ ఇచ్చి, యీ పెద్ద ప్రాజెక్టులకు కావలసిన ఫండ్స్ మనం చేకూర్చుకోవలసిన అవసరం ఉన్నదని చెబుతున్నాము. మా ప్రాంతంలో కొన్ని మైనర్ ఇరిగేషన్ స్కీమ్సు ఉన్నవి. అయితే కొన్నిచోట్ల కొన్ని స్కీమ్సు ఉన్నవి. నాకు తెలిసినప్పటినుండి—1952 నుండి. మా నియోజకవర్గంలో ఒక మూసి ప్రాజెక్టు కడతామని, ఆనకట్ట కడతామని, చెరువులన్నీ మైనర్ ఇరిగేషన్ స్కీమ్సులోపెట్టి, చెరువులన్నీ నింపి నీళ్ళు ఇస్తామని హామీ ఇస్తూ వచ్చారు. ఎలక్షన్ వచ్చినప్పుడల్లా—ఎలక్షన్‌కు ముందు రెండు నెలలనుండి జీపులు పేవ్‌లు తిరుగుతూ ఉంటాయి. ప్రతిసారి, గొలుసులు తీసుకువచ్చి, కొలతలు కొలుస్తూనే ఉంటారు. కాని ఇంతవరకు ఆ స్కీము అట్లాగే ఉంది. అసలు అది చేస్తారో, చేయరో కూడ తెలియకుండా పోతోంది. ఒంగోలు తాలూకాలో నెల్లూరుజిల్లా ప్రక్కన ఉన్న గ్రామాలు చాలా వెనుకబడిన గ్రామాలు, ఆ గ్రామాలలో పండేది డ్రైయిక్రాప్స్, ఈ సంవత్సరం అక్కడ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పశువులకు మేత లేకుండాపోయింది. ప్రతి సంవత్సరం యీ వళ్లూరు, పెళ్ళూరు, అల్లూరు తదితర గ్రామాలలో ఉన్న చెరువులన్నింటిలో ఏదో కొద్దిగా నీరు రాగానే తర్వాత వర్షాలుకురిసి చెరువులువిండి నీళ్ళు ఉంటాయనే ఉద్దేశ్యంతో పంటలు పండుతాయనే ఆశతో పంటవేసుకోవటం, తదుపరి వర్షాలు కురవకపోవటం, ఆ పంటకోసి పశువులమేతకు వేసుకోవటం, అక్కడ ఆహారపంటలు పండకపోవటం జరుగుతున్నది. అక్కడ షార్ట్‌టర్మ్ పంటలు-డ్రయి క్రాప్స్‌కూడ పండించటానికి వీల్లేకుండాపోతోంది. ఇది మంత్రిగారు గమనించి, అది స్టంట్ స్కీముకాకుండా, ఆ స్కీము ఏమయినది అది చేయటానికి అవకాశం ఉన్నదా, ఎప్పుడు చేస్తారనేది మంత్రిగారు తెలియజేయమని కోరుతున్నాము. ఆహారపంటలు పండించవలసిన గ్రామాలలో—ముఖ్యంగా యీ కోస్తల్ ఏరియాలో—ఎలక్ట్రిసిటీ ఉంటేనే చాలామటుకు పంటలు పండించటానికి అవకాశం ఉంది. దొరువులు త్రవ్వు కొని, దొరువులలో చిన్నచిన్న ఎలక్ట్రికల్ పంప్స్, మోటార్ పంప్స్ పెట్టుకొని పంటలు పండించుకోవటానికి అవకాశం ఉన్నది. లైన్స్ వేశారు. కరెంట్ వచ్చింది. కాని చాలావరకు ప్రజలకు పవ్వయి చేయలేకపోతున్నారు. కారణం ఏమిటంటే—మోటరియల్ లేదని, అదిలేదని, ఇదిలేదని చెప్పి జాప్యం చేస్తున్నారు. అక్కడ ఎంక్వైరీ వేసి రెండుమూడు సంవత్సరాలు అయినది, ఈతమొక్కలు, మొహ్మారు. కొత్తపట్నం గ్రామాలలో వ్యవసాయం కేవలం బావులమీద ఆధారపడిఉంది. అక్కడ

ఎక్కువగా బావులు త్రవ్వుకొని దానిమీద మోటవేసుకొని సేద్యం చేస్తూఉంటారు. అది చాలా అన్‌ఎకనమికల్‌గా ఉంటుంది వారికి—ఆ గ్రామాల బావులకు ఎలక్ట్రిసిటీ ఇస్తే వారు ఎక్కువగా ఆహారధాన్యాలు పండించటానికి అవకాశం ఉంటుంది. కొన్నిచోట్ల కొన్ని గ్రామాలకు ఎలక్ట్రిసిటీ ఇచ్చి, మధ్యమధ్యన కొన్ని చిన్నచిన్న గ్రామాలకు ఎలక్ట్రిసిటీ ఇవ్వకుండా వదలిపెడుతున్నారు. ఎందువల్ల వదలిపెడుతున్నారో తెలియదు. ఎలక్ట్రిసిటీ లైన్‌కు ఒక ఫర్లాంగ్, రెండు ఫర్లాంగులదూరంలో ఉన్న గ్రామాలకు ఎలక్ట్రిసిటీ ఇవ్వకపోవటం జరుగుతున్నది. ఎలక్ట్రిసిటీ ఇచ్చిన గ్రామాలకు ఒకటి రెండు ఫర్లాంగుల దూరంలో ఉన్న గ్రామాలకుకూడ ఎలక్ట్రిసిటీ సప్లయిచేయాలి. ఎలక్ట్రిసిటీ ఇండ్లలో దీపాలకొరకు ఇవ్వకపోయినాసరే. బావులకైనా కరెంట్ సప్లయి చేయాలని కోరుతున్నాను. కరెంట్ ఎక్కువసార్లు యీ గ్రామాలలో ఫెయిల్ అవుతున్నది. కారణం అర్థంకావటంలేదు. ఒంగోల్‌టౌన్‌లో కరెంట్ ఎందుకు ఫెయిల్ అవుతున్నదని ఇంజనీర్‌ను అడిగితే అవి ఎప్పుడో వేసినలైన్స్ అని, మొదట్లో కంపినీవేసిన లైన్స్ అని, అ లైన్స్‌లో చాలా మిస్టేక్స్ ఉన్నవని దానివల్ల ఫ్యూజ్ అయిపోతున్నదని ఆ లైన్స్ చేంజ్ చేసేవరకు యీ మిస్టేక్ ఉంటుందని అంటున్నారు. ముఖ్యంగా హాస్పిటల్స్ ఉన్నచోట్ల రాత్రిళ్ళు కరెంట్ ఫెయిల్ అవటంవల్ల చాలా ఇబ్బంది కలుగుతున్నది. నా అనుభవం చెబుతున్నాను. ఒకకేసు బల్లమీద పెట్టి ఆపరేషన్ చేయాలనుకొన్నప్పుడు కరెంట్‌పోయేది. ఆపరేషన్ చేస్తున్నప్పుడు కొంత మొదలుపెట్టిన తర్వాత కరెంట్ పోయేది. అప్పుడు బ్యాటరీ లైట్ తీసుకు వచ్చి చాలా ఇబ్బంది పడవలసి వచ్చేది. ఒంగోల్‌లో కరెంట్ ఫెయిల్‌అయితే మేము ఫోన్‌చేసి చెప్పేదానికి—వారికి అక్కడ ఫోన్ లేదు. ఒక మనిషి పోవాలి. ఇక్కడమండి ఒక మనిషిపోయి అక్కడ చెప్పి మళ్ళీవచ్చి, వాళ్ళు లైన్ రిపేర్ చేసేవరకు బల్లమీద కేసు బల్లమీదనే ఉండవలసివస్తుంది. దానివల్ల పరిమాదంజరిగే పరిస్థితి ఉంది. అక్కడ వారికి ఫోన్‌ఉండే ఏర్పాటుచేసి, ఎవరైనా కరెంట్ ఫెయిల్ అయినపుడు మెసేజ్ తెలియజేసినట్లయితే, వారు వెంటనే రెక్టిఫై చేయటానికి కొన్ని అవకాశాలు కలుగజేస్తే ఇబ్బందిలేకుండా పోతుందని తెలియజేస్తున్నాను.

రోడ్ల విషయంలో—మా కొత్తపట్నం అల్లూరు మధ్య ఒక వంతెన కట్టారు. రోడ్ వేసారు. చెక్ మెజర్‌మెంట్ అవుతుంది. మంచి వానవచ్చి, వెలువ వచ్చే టప్పటికి మళ్ళీ ఆ వంతెనగాని, రోడ్‌గాని కనిపించదు. ఈ పది సంవత్సరాలలో 9 సార్లు కట్టారు. మళ్ళీ రిపేర్‌చేసి కడుతున్నారు. అక్కడ ఏవైనా లోపాలు ఉన్నప్పుడు ఆ బ్రిడ్జ్ కాంక్వర్‌చేసి బాగా ఉందని చెప్పిన ఇంజనీర్స్‌పై ఆ బ్రిడ్జి కడుతున్నప్పుడు ఉన్న సూపర్‌వైజర్స్‌పై తీవ్రమైన చర్యలు ప్రభుత్వం తీసుకొంటే, ఇటువంటి అగచాట్లు పోతాయని మనవి చేస్తున్నాను.

ఇలాంటివి ఎన్నోసార్లు జరిగినాయి. గుండ్లకమ్మరగ్గర కొన్నిలక్షలు ఖర్చు పెట్టి కట్టిన bridge పూర్తిఅయింది. Open చేయలేదు. Open చేయకముందే పూర్తిగా కొట్టుకుపోయింది మరల ఒక ఏడాది పనిచేయాల్సివచ్చింది ఈ లోపం ఎక్కడ జరుగుచున్నది ? ఈ లోపం ఇంజనీరుదా ? కట్టడంలో వచ్చిన లోపమా ? అని తీవ్రంగా ఆలోచన చేయకపోయినట్లయితే మనం పెట్టే ఖర్చు వృధా అయి పోతుందని మనవిచేస్తున్నాను. తరువాత Smuggling of the cement ఈ constructions కు వచ్చే సిమెంటు సక్రమంగా వీటికి వాడడంలేదని తెలుస్తున్నది. అలాంటప్పుడు ఏమిచేయాలంటే construction అయిపోయిన తరువాత Chips of that blocks తీసుకొని వెళ్ళి వాటిని analyse చేయండి. మనం అనుకున్న ప్రకారం సిమెంటు ఉన్నదా లేదా అనే విషయం పరిశీలన చేయాలి. అలాంటి పరిశీలనలో సిమెంటు చాలా తక్కువవేశారు. అని తెలిస్తే చర్య తీసుకొంటే అలాంటివి ముందుముందు జరగకుండా ఉండేటట్లుగా ఆఫీసర్‌లలో ఒక విధమైన భయం ఉంటుంది. contractor కు భయం ఉంటుంది. కనుక ఈ రకంగా చేయాలని మనవిచేస్తున్నాను మూసి వరదలవల్ల ఎనమెల్లూరు గ్రామం, ఉల్పిగ్రామాలు షారమంచి గ్రామాలు చాలమటుకు కొట్టుకుపోయాయి. ఇండ్ల వరకు వచ్చినది. దానికి ఒక గోడకట్టి రివట్‌మెంట్ కడతారని ఎప్పటినుంచో చెపుతున్నారు. అది ఇంకా ఏ మాత్రం జాగుచేసినా ఆ గ్రామాలకు ప్రమాదం జరిగే అవకాశం ఉన్నది. ఎనమెల్లి గ్రామం చాలామటుకు పోయింది. అక్కడ పోతూఉంటే తెలుస్తుంది. bridge దగ్గర చాలా గ్రామాలు కొట్టుకుపోయాయి. ఆ గ్రామాలకు రక్షణ కలుగచేస్తేనేగాని అవి అక్కడ ఉండలేవు దానికి రివెట్‌మెంట్ కట్టించమని కోరుతున్నాము. రోడ్లు మనం చూస్తూనే ఉన్నాము. ఎన్నో accidents జరుగుతున్నాయి. దెబ్బలు తగులుతున్నాయని అనేకమంది మిత్రులు చెపుతున్నారు. దీనికి కారణం ఏమిటి ? వీటిని ఎట్లా prevent చేయగలుగుతామని మనమందరము కలిసి దీర్ఘంగా ఆలోచించవలసియున్నది. రోడ్లు వేసేటప్పుడు యింత weight bare చేయగలుగుతాయి. అమ్ముకొని మనం వేస్తున్నాము ఇంత tonnage bare చేస్తుందని. కాని ఆ రోడ్లమీద పోయే బండ్లు చూస్తూవుంటే 5 tons vahicles మీద 6 tons, 8 tons, 10 tons load వేస్తున్నారు, అదేవిధంగా 10 tons load అనుకొనేదానికి 12, 13, టన్నుల load వేసి బండ్లు పోతున్నాయి. దీనిని మనం check చేయాల్సిన అవసరం ఉన్నది. దీనిని check చేసినందువల్ల రెండువిధాల లాభపడతాము 5 tons load గల బండి 6, 7 tons load తీసుకుపోతూ ఉంటే టాక్సు వసూలుచేసుకోవచ్చు. దానివల్ల రోడ్లు బాగుపడతాయి. There is one machine in Andhra Pradesh which, while the vehicle passes through the

Road, records the weight of the vehicle ఎక్కడో ఒకచోట centre of the junction, where all the main roads, వేసేసి vehicles, taxies యొక్క loads లో restriction రావాలని మనవి చేస్తున్నాను. ఈ roads చాలా narrow గా ఉండడంవల్ల damages జాస్తి అవుతుంది. ఎక్కడైతే heavy traffic ఉంటుందో అక్కడ roads broaden చేసి సరైన పద్ధతిలో ఉంచుకోవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తూ ఉన్నాను. ఈ విషయాలను గురించి మంత్రిగారు సక్రమంగా ఆలోచించి చేయవలెనని ప్రార్థిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ జి. సి. కొండయ్య (నెల్లూరు): అధ్యక్షా, ప్రభుత్వ ఖర్చులో దాదాపు సగండబ్బు వ్యయం అవుతున్నది. ఈ demands చాలా ముఖ్యమైనవి. 100 కి 80 మందికి వృత్తిగా ఉన్న వ్యవసాయాభివృద్ధికి, పరిశ్రమల అభివృద్ధికి ఆధునిక ప్రపంచంలో విద్యుచ్ఛక్తి చాలా ముఖ్యమైనది. దురదృష్టవశాత్తు ఆంధ్రలో విద్యుచ్ఛక్తి లోపం యింకా తీరలేదు ఈ సరఫరాకూడ సక్రమంగా జరగడంలేదని, తగినంత అందడంలేదనేది మనకు తెలిసిన విషయమే. కాని ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే - శక్తివంతులైన, సమర్థులైన ఎ పి. సుబ్బారెడ్డిగారు ఈ portfolio చూస్తున్నప్పటికికూడా electricity లో ఉన్న లోపాలను, ధర ఎక్కువగా ఉన్నది, దానిని పరిష్కరించలేకపోవడం ఎందుచేతనో అర్థంకాకుండా ఉన్నది. ఇతర రాష్ట్రాలతోపోల్చి చూసుకున్నప్పుడు మద్రాసులో unit 14 n. P. యిస్తున్నారు. మైసూరు 10 n. P. యిస్తున్నారు. ఒరిస్సాలో 11 n. P. యిస్తున్నారు.

*Mr. Speaker:* House adjourned to 8-30 a. m. tomorrow morning.

1.07 P.M. *[The House then adjourned till Half Past Eight of the Clock on Tuesday, the 10th March, 1964.]*